PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 27 | విజయవాడ, ఆదివారం 27 ఆగస్టు 2023 | 6 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 27 August 2023 | Rs

ఉత్తరప్రదేశ్‌లో అమానుషం!

- ముస్లిం విద్యార్థిపై విషం గక్కిన టీచర్
- సహచర విద్యార్థులతో చెంపదెబ్బలు

లోపలి పేజీలో..

ప్రణయ్‌కు కాంస్యమే

- హోరాహోరీ సెమీస్‌లో ఓటమి
- బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్

లోపలి పేజీలో

చంద్రయాన్‌ 3లో కీలక వ్యవస్థలైన విక్రమ్‌ ల్యాండర్‌, ప్రజ్ఞా రోవర్‌ పనితీరును ప్రధాని మోడీకి వివరిస్తున్న ఇస్రో ఛైర్మన్‌ ఎస్‌ సోమనాథన్‌

విజ్ఞాన విజయాలపై మతతత్వ ముద్ర

- ఇస్రోను సందర్శించి, శాస్త్రవేత్తలను అభినందించిన ప్రధాని
- చంద్రుడిపై అడుగిడిన ప్రదేశానికి శివశక్తి కేంద్రంగా నామకరణం
- ఆగస్టు 23ను జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించిన మోడీ

బెంగళూరు: ఆ రంగం ఈ రంగం అన్న తేడా లేకుండా అన్ని రంగాల్లోను మతతత్వాన్ని చొప్పించేసందుకు యత్నిస్తున్న మోడీ ప్రభుత్వం చివరికి అంతరిక్ష రంగాన్ని కూడా వదలలేదు. ఆరు దశాబ్దాలుగా రోదసీ రంగంలో శాస్త్రవేత్తలు సాగించిన అద్భుతమైన కృషి, విజయాలపై తనదైన రీతిలో మతతత్వ పాద ముద్ర ఉండేలా చూసుకుంది. దక్షిణాఫ్రికా, గ్రీస్‌ దేశాల్లో నాలుగు రోజుల పర్యటన పూర్తి చేసుకుని శనివారం బెంగళూరు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోడీ, అటు నుంచి నేరుగా ఇస్రో కేంద్రానికి వెళ్లి. చంద్రయాన్‌ -3ని విజయవంతం గావించిన శాస్త్రవేత్తలను స్వయంగా అభినందించారు. విక్రమ్‌ ల్యాండర్‌ దిగిన ప్రాంతానికి శివశక్తి అని, చంద్రయాన్‌-2 కూలిపోయిన ప్రదేశానికి 'తిరంగా' అని నామకరణం చేస్తున్నట్టు మోడీ ప్రకటించారు. అంతరిక్ష రంగంలో విశేష కృషి చేసిన మహనీయుల పేర్లను సాధారణంగా ఇటువంటి వాటికి పెట్టడం ఆనవాయితీ. దీనికి భిన్నంగా మత ప్రమేయంతో కూడిన పేర్లను ప్రధాని ఎంచుకోవడం గమనార్హం.

ఆగస్టు 23న చంద్రుడిపై ల్యాండ్‌ అయిన విక్రమ్‌ ల్యాండర్‌ నుంచి బయటకొచ్చిన మిగతా 2లో

దళిత సమస్యలే జాతీయ ఎజెండా

- బిజెపి అధికారంలోకొచ్చాక ఎస్‌సిల పరిస్థితి అధ్వానం
- దేశవ్యాప్తంగా ఉద్యమానికి కార్యాచరణ
- జాతీయ దళిత సమ్మిట్‌లో పలువురు వక్తలు

జాతీయ దళిత సమ్మిట్‌లో మాట్లాడుతున్న హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌ ఉండ్రు

ప్రజాశక్తి- హైదరాబాద్‌ బ్యూరో

వచ్చే పార్లమెంట్‌ ఎన్నికలతోపాటు రాబోయే కాలంలో దళితుల సమస్యలే జాతీయ స్థాయిలో ప్రధాన ఎజెండా కావాలని పలువురు మేధావులు ఆకాంక్షించారు. బిజెపి అధికారంలోకొచ్చాక దేశంలో దళితుల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. డిసెంబర్‌, జనవరి మాసాల్లో దేశవ్యాప్తంగా దళిత సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో రెండురోజుల జాతీయ దళిత్‌ సమ్మిట్‌ శనివారం ప్రారంభమైంది. దీనికి సెంటర్‌ ఫర్‌ దళిత్‌ స్టడీస్‌ చైర్‌పర్సన్‌ మల్లేపల్లి లక్ష్మయ్య, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్‌, డిఎస్‌ఎంఎం నాయకులు సుభాషిణి అలీ, జాతీయ నాయకులు నిర్మల్‌, ధీరేంద్ర ఝా, గుల్జార్‌సింగ్‌ గోరియా అధ్యక్షవర్గంగా వ్యవహరిం చారు. 26 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 300 మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారు. డాక్టర్‌ బిఆర్‌ అంబేద్కర్‌ చిత్రపటానికి నివాళులర్పించిన తర్వాత సమ్మిట్‌ ప్రారంభమైంది. లక్ష్మయ్య మాట్లాడుతూ దళితులపై వివక్ష, ఆర్థిక అసమాన తలు, సామాజిక వెలివేతలు వంటి ఎన్నో సామాజిక సమస్యలు పరిష్కారం కాకుండా మిగిలిపోవడం ఆందోళనకరమన్నారు. భవిష్యత్‌లో జరగబోయే పరిణామాలు, అభివృద్ధిపై చర్చించి ప్రజల ముందు పెట్టడానికి, రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీల ఎజెండాల్లో దళితుల అంశాన్ని పెట్టడానికి ఈ సదస్సు ఉపయోగపడనుందని పేర్కొన్నారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం : రాజశేఖర్‌ ఉండ్రు

'దళితుల ఎజెండాపై ముసాయిదా పత్రం' అంశంపై హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌ ఉండ్రు కీలకోపన్యాసం చేశారు. సామాజిక న్యాయసాధన, అంటరానితనం నిర్మూలన, దళితులు, గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం డాక్టర్‌ బిఆర్‌ అంబేద్కర్‌ రాజ్యాంగంలో హక్కులు పొందుపర్చారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. ఆర్టికల్‌ 46 ప్రకారం దళితులు, గిరిజనులకు జీవనోపాధి, ఉపాధి, విద్య, భూమి, ఆరోగ్య సంరక్షణ, రిజర్వేషన్లు తప్పనిసరిగా కల్పించాల్సి ఉందని వివరించారు. దళితులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన తర్వాత తొలిసారిగా రిజర్వుడ్‌ నియోజకవర్గం నుంచి అంబేద్కర్‌ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత రాజ్యాంగ పీఠికలో పొందుపర్చిన సమానత్వం, స్వావలంబన, లౌకికత్వం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయన్నారు.

బిలియనీర్ల దేశం భారత్‌ : కాకి మాధవరావు

దేశంలో బ్రిటీషు ప్రభుత్వం పోయి బిలియనీర్ల ప్రభుత్వం వచ్చిందని, అందుకు సిగ్గుపడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు అన్నారు. బిలియనీర్లలో ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా పేరుగాంచింద న్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ఆదాయం పన్ను 75 శాతం వసూలైతే, ప్రస్తుతం 30 శాతానికి పడిపోయిందని గుర్తుచేశారు. దళితులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగంలో అసమానతలు, వివక్ష ఎదుర్కొంటున్నారని తెలిపారు.

రాజ్యాంగం రద్దుకు కుట్ర : సుభాషిణీ అలీ

భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని తెచ్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్‌ కుట్ర చేస్తోందని దళిత్‌ సోషణ్‌ ముక్తి మంచ్‌ (డిఎస్‌ఎంఎం) నేత సుభాషిణీ అలీ విమర్శించారు. దళితుల్లో ఎక్కువగా మహిళలే పీడనకు గురవుతున్నారన్నారు. దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా హిందూత్వ శక్తులు చట్టాలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణలో మాల, మాదిగల మధ్య, మణిపూర్‌లో గిరిజనులు, ఇతర ప్రాంతాల ప్రజల మధ్య ప్రభుత్వాలే చీలికలు తీసుకొస్తున్నాయన్నారు. వీటన్నింటిని ప్రజలు తిప్పికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు.

దేశవ్యాప్త ఉద్యమానికి కార్యాచరణ : బి.వెంకట్‌

దళితుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్మించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్‌ అన్నారు. రాబోయే కాలంలో దళితుల సమస్యలే జాతీయ ఎజెండా కావాలని, ఆ దిశగా ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు.

మోడీ ప్రభుత్వం వివక్షతను పెంచి పోషిస్తోంది : రాధాకృష్ణన్‌

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ హయాంలో దళితులపై వివక్ష, అసమానతలు పెరిగాయని కేరళ దేవాదాయ శాఖ మంత్రి రాధాకృష్ణన్‌ అన్నారు. చరిత్ర, సైన్స్‌ రంగాల్లో మతోన్మాద భావజాలాన్ని చొప్పించేందుకు కుట్రలు చేస్తోదని విమర్శించారు. కేరళ రాష్ట్రంలో అసమానతలు, వివక్షతకు తావులేకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దేవాలయాల్లో దళితులను అర్చకులుగా నియమించిందని వివరించారు. ఉన్నత కుటుంబం నుంచి వచ్చిన కృష్ణ పిళ్లై 1931లో దళితులపై వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. ఆయనపై ఆర్‌ఎస్‌ఎస్‌ గూండాలు దాడి చేశారని, అయినా వాళ్లకు ఎదురొడ్డి నిలిచారని వివరించారు.

విద్య, ఉపాధితోనే దళితుల్లో సాధికారత : లింబాద్రి

తెలంగాణలో 2014కు ముందు ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో రిజర్వేషన్లు అమలు కాలేదని ఉన్నత విద్యామండలి చైర్మన్‌ ఆర్‌ లింబాద్రి తెలిపారు. 2014 తర్వాత 'దోస్త్‌' ద్వారా 1,040 ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో రిజర్వేషన్లు అమలు చేస్తున్నామన్నారు. దళితుల సాధికారతకు ఎన్నో చట్టాలు, జిఒల వచ్చినా ఆశించిన ఫలితాలు రాలేదని తెలిపారు. విద్య, ఉపాధి ద్వారానే దళితుల్లో సాధికారత సాధ్యమన్నారు.

ఎన్‌ఇపితో దేశానికే ప్రమాదం : నరేంద్రకుమార్‌

ప్రయివేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ కారణంగా దేశంలో ఉద్యోగాల సంఖ్య పడిపోయిందని జెఎన్‌యు ప్రొఫెసర్‌ నరేంద్రకుమార్‌ అన్నారు. నూతన విద్యావిధానం (ఎన్‌ఇపి)-2020 వల్ల ప్రయివేటు స్కూళ్లలో దళితులు, ఆదివాసీల పిల్లలకు ప్రవేశం ఉండదని, దేశానికే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటు, విదేశీ యూనివర్సిటీలతో ప్రభుత్వ యూనివర్సిటీలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రస్తుతం రాజ్యాంగ సంస్థలు స్వతంత్రను కోల్పోయాయని పేర్కొన్నారు.

ధరలు, నిరుద్యోగం, విద్యుత్‌ భారాలపై 30 నుంచి సిపిఎం సమరభేరి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- భేరి కార్యాచరణ పోస్టర్‌ ఆవిష్కరణ
- ప్రభుత్వం స్పందించకపోతే 5న భవిష్యత్‌ కార్యాచరణ

సమరభేరి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వి శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్‌ భారాలతో ప్రజలను దోచుకుతింటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 30వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమరభేరి పేరుతో ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం విజయవాడ బాలోత్సవ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.సీతారాం, వి.వెంకటేశ్వర్లు, కె.సుబ్బరావమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమరభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ భారాలకు వ్యతిరేకంగా 30వ తేదీ నుండి సెప్టెంబరు నాలుగోతేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 30, 31 తేదీల్లో ప్రచారం, సంతకాల సేకరణ, ఒకటోతేదీన సచివాలయాల్లో అర్జీలు సమర్పిస్తామని, నాలుగోతేదీన అన్ని మండల కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామని పేర్కొన్నారు. అప్పట్లోపు ప్రభుత్వం స్పందించకపోతే 5వ తేదీన పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో చర్చించి భవిష్యత్‌ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. కేంద్రం విధిస్తున్న షరతులకు తలొగ్గి రాష్ట్రం ఇష్టం వచ్చినట్లు భారాలు మోపుతోందని అన్నారు. ప్రపంచ బ్యాంకు షరతులను కేంద్రం అమలు చేస్తూ రాష్ట్రాలపైనా రుద్దుతోందని చెప్పారు. రాష్ట్రం కూడా అప్పుల కోసం కేంద్రం విధించిన షరతులన్నీ అమలు చేస్తోందని, దీనివల్ల సామాన్య ప్రజలపై మోయలేని భారాలు పడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్‌ ఛార్జీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందని, గతంలో రూ.200 బిల్లు వస్తే ఇప్పుడు రూ.400 వస్తోందని, మిగతా 2లో

ఆగివున్న కోచ్‌లో మంటలు

- తొమ్మిది మంది సజీవ దహనం
- మరో 20 మందికి తీవ్రగాయాలు
- మదురై రైల్వే జంక్షన్‌ వద్ద దారుణం

భస్మీపటలమైన స్లీపర్‌ క్లాస్‌ కోచ్‌

చెన్నై : ఆగివున్న రైల్వే కోచ్‌లో మంటలు చెలరేగి ఉత్తరప్రదేశ్‌కు చెందిన తొమ్మిది మంది పర్యాటకులు సజీవ దహనమయ్యారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘోరం తమిళనాడు లోని మదురై రైల్వే జంక్షన్‌ సమీపంలో సంభవించింది. శనివారం ఉదయం 5:30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం ఒక టూర్‌ ఆపరేటర్‌ ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నుంచి ఒక స్లీపర్‌ క్లాస్‌ కోచ్‌ను బుక్‌ చేసుకున్నారు. ఈ కోచ్‌ వివిధ రైళ్లకు అనుసంధానించబడుతూ వివిధ పర్యాటక స్థలాలకు వెళుతుంది. ఈ కోచ్‌లో 55 మంది పర్యాటకులు, ఎనిమిది మంది సహాయక సిబ్బంది, ఈ కోచ్‌ను బుక్‌ చేసుకున్న టూర్‌ ఆపరేటర్‌ పర్యటిస్తున్నారు. శుక్రవారం ఈ కోచ్‌ను పునలౌర్‌-మదురై ఎక్స్‌ప్రెస్‌తో అనుసంధానించారు. కన్యాకుమారి, పద్మనాభపురం సందర్శించుకుని శనివారం ఉదయానికి మదురై రైల్వే జంక్షన్‌కు చేరుకున్నారు. ఈ కోచ్‌ను జంక్షన్‌కు దక్షిణంగా 800 మీటర్ల దూరంలో స్టేబ్లింగ్‌ లైన్‌లో నిలిపించారు. ఉదయం 5:45 గంటల సమయంలో కోచ్‌లో మంటలు చెలరేగుతున్నట్లు సమాచారం అందుకున్న అగ్నిమాపక, సహాయక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేసింది. గాయపడినవారిని రైల్వే ఆసుపత్రికి, ప్రభుత్వ రాజాజీ ఆసుపత్రి (జిఆర్‌హెచ్‌)కు తరలించారు. కోచ్‌ లోపలి నుంచి లాక్‌ చేసి ఉండటంతో అందులో ఉన్న ప్రయాణికులు బయటకి రావడం కష్టమైంది. ప్రాథమిక విచారణను బట్టి గ్యాస్‌ సిలిండర్‌ను తెచ్చి, పొయ్యిపై టీ కాస్తుండగా ఈ మంటలు చెలరేగినట్లు తేలింది. ప్రమాద స్థలం నుంచి గ్యాస్‌ సిలిండర్‌, ప్రెషర్‌ కుక్కర్లను అధికా రులు స్వాధీనం చేసుకున్నారు. మంటలకు కోచ్‌ మిగతా 2లో

అండర్‌ గ్రాడ్యుయేట్‌, పోస్టు గ్రాడ్యుయేట్‌ కోర్సుల కోసం అడ్మిషన్ల కౌన్సెలింగ్‌ షెడ్యూల్‌

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అండర్‌ గ్రాడ్యుయేట్‌, పోస్టు గ్రాడ్యుయేట్‌ కోర్సుల్లో చేరేందుకు అడ్మిషన్ల కౌన్సెలింగ్‌ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఈ మేరకు శనివారం మండలి సెక్రటరీ వై నజీర్‌ అహ్మద్‌ ఒక ప్రకటన విడుదల చేశారు. వెబ్‌ ఆధారిత అడ్మిషన్ల కౌన్సెలింగ్‌ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కామన్‌ ఎంట్రన్స్‌ టెస్ట్‌	అడ్మిషన్ల షెడ్యూల్‌
ఐ సెట్‌ (ఎంబిఎ/ఎంసిఎ)	06.09.2023
పిజిసెట్‌ (ఎంఎ/ఎమ్‌ఎస్‌సి/ఎమ్‌కామ్‌ మొదలైనవి)	11.09.2023
పిజి సెట్‌ (బి.పి.ఇడి/యుజిడిపిఇడి)	17.09.2023
లా సెట్‌ (ఎల్‌ఎల్‌బి 3, 5 ఏళ్లు/ఎల్‌ఎల్‌ఎమ్‌	26.09.2023
ఎడ్‌ సెట్‌ (బిఇడి)	30.09.2023

అమృతమూర్తికి అశ్రునివాళి

కీ॥శే॥ కామ్రేడ్‌ డా॥ కొంగర దేవదాసు గారు

జననం : 15-08-1953 మరణం : 15-08-2023

చెరగని చిరునవ్వు... తరగని ఆప్యాయత... అందరికీ పంచిన మహోన్నత వ్యక్తి...
హుజూర్‌ నగర్‌లో ప్రజావైద్యశాల స్థాపించి, ప్రజా వైద్యులుగా ఎనలేని సేవలందించి,
ప్రేమ ఆప్యాయతలతో కూడిన పలకరింపుతో, నమ్మిన ఆశయం కోసం చివరి వరకూ నిలిచి,
అందరి అభిమానాన్ని చూరగొన్న మీరు చూపిన మార్గంలో పయనిస్తాము...
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అశ్రునివాళులర్పిస్తూ...

భార్య : కొంగర సుగుణ

కుమారులు - కోడళ్లు

డా॥ కొంగర శ్రీకాంత్‌ - డా॥ కొంగర సాయి స్వప్నిక

డా॥ కొంగర రవికాంత్‌ - డా॥ కొంగర ఉదయ

కుమార్తె - అల్లుడు

డా॥ జి.ప్రశాంతి - డా॥ జి.శరత్‌బాబు

మరియు

మనవళ్ళు, మనవరాండ్రు

సంస్మరణ సమావేశం : ది.27-8-2023 ఆదివారం మధ్యాహ్నం 12-00 గం.లకు A Plus కన్వెన్షన్‌ సెంటర్‌, ఆచార్య రంగా నగర్‌, బెంజ్‌సర్కిల్‌, విజయవాడ నందు జరుగును.

నేడు అంగన్‌వాడీ ఉద్యోగుల ఐక్య రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడలో ఆదివారం అంగన్‌వాడీ ఉద్యోగుల ఐక్య రాష్ట్ర సదస్సు జరగనున్నట్లు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె లలితమ్మ, ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఆర్ జ్యోతి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, ఒకవైపు అవసరం లేని యాప్‌లు ప్రవేశపెడుతూ.. మరోకవైపు జీతభత్యాల్ని పెంచకపోగా, ద్రవ్యోల్బణం ప్రాతిపదికన జీతాల్ని కుదిస్తోందని విమర్శించారు.

విదేశీ బంగారం, నగదు స్వాధీనం

ప్రజాశక్తి-విజయవాడ

శ్రీలంక, దుబాయ్ నుంచి మన రాష్ట్రంలోకి అక్రమంగా స్మగ్లింగ్ అవుతున్న విదేశీ బంగారాన్ని, కరెన్సీని విజయవాడ కస్టమ్స్ అధికారులు శనివారం పట్టుకున్నారు. వీటి విలువ రూ.6.4 కోట్లు ఉంటుందని వారు తెలిపారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నై నుంచి విజయవాడకు వస్తున్న కారును బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద కస్టమ్స్ అధికారుల తనిఖీ చేశారు. 4.5 కిలోల విదేశీ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించిన అనంతరం 6.8 కిలోల బంగారం, రూ.1.5 లక్షల విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి విశాఖపట్నంలోని ఆర్థిక నేరాల కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలోనూ, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో ఇంతవరకు రూ.40 కోట్ల విలువైన 70 కిలోల బంగారాన్ని పట్టుకున్నట్టు విజయవాడ కస్టమ్స్ ప్రివెంటివ్ కమిషనర్ అధికారులు తెలిపారు.

కాంగ్రెస్ టికెట్ కోసం పోటాపోటీ

- 119 నియోజకవర్గాలకు 1,025 దరఖాస్తులు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ కోసం అధిక సంఖ్యలో ఆశావహులు పోటీపడుతున్నారు. సీనియర్ నాయకుల నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అర్జీలు అందజేశారు. మొత్తంగా 119 నియోజకవర్గాలకు 1025 దరఖాస్తులు వచ్చాయి. ఆశావహుల్లో పలువురు పారిశ్రామికవేత్తలూ ఉన్నారు. కొందరు నేతలు రెండు, మూడు నియోజకవర్గాల నుంచి పోటీకి ఆసక్తి చూపారు. కొడంగల్ నుంచి పిసిసి అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డి ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేశారు. మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. రిజర్వుడ్ సెగ్మెంట్‌ల నుంచి ఎక్కువ డిమాండ్ ఉంది. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క (మధిర), ఎమ్మెల్యేలు శ్రీధర్ బాబు (మంథని), సీతక్క (ములుగు), జగ్గారెడ్డి (సంగారెడ్డి), పొదెం వీరయ్య (భద్రాచలం) ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల నుంచి అదనంగా అర్జీలు వచ్చాయి. రాష్ట్రంలో అత్యధికంగా ఇల్లందు ఎస్‌టి రిజర్వుడు నియోజకవర్గానికి 38 మంది దరఖాస్తు చేశారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, పాలేరు, కొత్తగూడెం నియోజకవర్గాలపై ఆసక్తి చూపారు. కొద్దికాలంగా గాంధీ భవన్‌కు దూరంగా ఉంటున్న కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ... కంటోన్మెంట్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

ఫ్రాన్స్ రాయబారిని బహిష్కరించిన నైగర్ జుంటా

నియామె : దేశం విడిచి వెళ్లాల్సిందిగా ఫ్రెంచి రాయబారి సిల్వన్ ఐటెకు నైగర్ మిలటరీ ప్రభుత్వం 48 గంటల గడువు ఇచ్చింది. ఈ మేరకు నైగర్ విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నైగర్ జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా ఫ్రెంచి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్న నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడినట్లు తెలిపింది. నైగర్ కొత్త విదేశాంగ మంత్రిని కలుసుకునేందుకు ఆహ్వానం పంపితే ఫ్రెంచి రాయబారి స్పందించకపోవడం కూడా అందులో ఒకటి అని ఆ ప్రకటన పేర్కొంది. అయితే జుంటా ఇచ్చిన గడువును తాము ఆమోదించలేదని ఫ్రాన్స్ విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. రాయబారులను వైదొలగాల్సిందిగా ఫ్రాన్స్‌కు ఆదేశాలు జారీ చేసే అధికారం మిలటరీ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. జులై 26నే నైగర్ అధ్యక్షులు మహ్మద్ బజూమ్‌ను బ్రిగేడియర్ జనరల్ అబ్దుర్ రహమాన్ నేతృత్వంలో సైనికులు పదవీచ్యుతుడిని చేశారు.

ఆగివున్న కోచ్‌లో మంటలు

(మొదటి పేజీ తరువాయి)

దాదాపుగా పూర్తిగా దగ్ధమయింది. ఈ నెల 17న లక్నో నుంచి బయల్దేరిన ఈ కోచ్ 29వ తేదీకి తిరిగి అక్కడకు చేరుకోవాల్సి ఉంది. శనివారం మదురైలోని మీనాక్షి ఆలయాన్ని పర్యాటకులు సందర్శించాల్సి ఉంది. ఈ ప్రమాదంపై రైల్వే శాఖ పూర్తి స్థాయి విచారణకు ఆదేశించింది. మృతుల కుటుంబాల ఒకొక్కరికీ రూ.10 లక్షల పరిహారాన్ని ప్రకటించింది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాల ఒకొక్కరికీ రూ 3 లక్షల పరిహారం ప్రకటించారు. మృతదేహాలను స్వగ్రామం తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

కెసిఆర్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారు

- దశాబ్దాలు దేశాన్ని పాలించిన కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏం చేశాయి?
- ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్ ప్రకటించిన రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ప్రజాగర్జన సభలో మాట్లాడుతున్న మల్లికార్జున ఖర్గే

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో నియంత కెసిఆర్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలూ పోరాడారని, అయితే, తనవల్లే తెలంగాణ వచ్చిందని కెసిఆర్ చెప్పుకుంటున్నారని విమర్శించారు. సోనియాతో ఫొటో తీసుకుని బయటకు వచ్చి మాట మార్చిన మోసకారి కెసిఆర్ అని దుయ్యబట్టారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కెవిఆర్ మైదానంలో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజాగర్జన సభకు ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్‌లోని 12 హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకెంత కాలం కాంగ్రెస్ పార్టీని తిడతావని ప్రధాని మోడీని ఆయన ప్రశ్నించారు. దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెసేతర ప్రభుత్వాలు దేశానికి ఏం చేశాయని నిలదీశారు. నెహ్రూ, పటేల్ కలిసి చిన్నచిన్న రాజ్యాలను భారతదేశంలో ఏకం చేశారని గుర్తు చేశారు. 53 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో దేశాన్ని బలోపేతం చేశామన్నారు. ఆహార భద్రతా చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులను ఎవరు నిర్మించారు? కాంగ్రెస్ చేసిన పనుల వల్లే ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగిందన్నారు. భూ సంస్కరణలు అమలు చేసి జమీందారీ వ్యవస్థను నిషేధించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. బ్యాంకులను జాతీయం చేసింది ఎవరు? నరేగా చట్టం తెచ్చింది ఎవరు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్‌కు అనేక జాతీయ సంస్థలు వచ్చాయన్నారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని వివరించారు. దేశాన్ని ఐక్యంగా ఉంచడమే కాంగ్రెస్ సిద్ధాంతమనీ, ప్రజల మేలు కోసమే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని పునరుద్ఘాటించారు. కెసిఆర్... బయట బిజెపిని తిడతారు, లోపల మంతనాలు జరుపుతారని విమర్శించారు.

జనాభా ప్రాతిపదికన ఎస్‌సిలకు 18 శాతం, ఎస్‌టిలకు 12 శాతం రిజర్వేషన్లు

ఖర్గే సమక్షంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్‌ను ప్రకటించారు. జనాభా ప్రాతిపదికన ఎస్‌సిలకు 18 శాతం, ఎస్‌టిలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు రూ. 6 లక్షలు ఇస్తామని ప్రకటించారు. ఎస్‌సి, ఎస్‌టిలు పదో తరగతి పాసైతే రూ.10 వేలు, డిగ్రీ పాసైతే రూ.25 వేలు, పిజి పాసైతే రూ.లక్ష, పిహెచ్‌డి, ఎంఫిల్ చేసిన వారికి రూ.5 లక్షలు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి నలుగురు వ్యోమగాములు

న్యూయార్క్ : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వుండి ప్రయోగాలు చేసేందుకు గానూ నాలుగు దేశాల నుండి నలుగురు వ్యోమగాములు శనివారం బయలుదేరి వెళ్ళారు. స్పేస్ ఎక్స్ కేప్స్యూల్‌లోని ప్రయోగశాలకు వారు ఆదివారం చేరతారు. మార్చి నుండి అక్కడే వుంటూ ప్రయోగాలు చేసిన నలుగురు వ్యోమగాములు భూమికి తిరిగి వచ్చేస్తారు. వారి స్థానంలో ఈ నలుగురు వెళుతున్నారు. శనివారం తెల్లవారు జామున కెన్నడీ స్పేస్ సెంటర్ నుండి రాకెట్‌ను ప్రయోగించారు. ఇందులో నాసా వ్యోమగామితో పాటూ డెన్మార్క్, జపాన్, రష్యాలకు చెందిన వ్యోమగాములు వున్నారు. ఇప్పటివరకు స్పేస్ ఎక్స్ టాక్సీ ఫ్లైట్‌ల్లో ప్రతీసారీ నాసాకు చెందిన ఇద్దరు లేదా ముగ్గురు వ్యోమగాములు వుండేవారు, మొదటిసారిగా ఇప్పుడే ఒక్కొక్కరూ ఒక్కో దేశానికి చెందిన వారున్నారు. ఉమ్మడి లక్ష్యంతో ఐక్య బృందంగా వెళుతున్నామని నాసాకు చెందిన జాస్మిన్ మొగబెలీ రోదసీ స్టేషన్ నుండి వ్యాఖ్యానించారు. వీరందూ ఆరు మాసాల పాటు రోదసీలో వుంటారు. రోదసీని అన్వేషించాలంటే మనందరం కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం వుందని యురోపియన్ స్పేస్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ జోసెఫ్ అచాబచర్ బయలుదేరడానికి ముందుగా వ్యాఖ్యానించారు. రోదసీ అనేది అందరినీ, అంతర్జాతీయ సహకారం చాలా కీలకమని అన్నారు.

భూగర్భ జలాల పథకం స్కీమ్‌లలో 9వ స్థానంలో ఎపి

- మైనర్ ఇరిగేషన్ స్కీమ్‌లపై
- ఆరో గణన రిపోర్టు రిలీజ్ చేసిన కేంద్ర జలశక్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో భూగర్భ జలాల (గ్రౌండ్ వాటర్, జిడబ్ల్యు) స్కీమ్‌లలో ఆంధ్రప్రదేశ్ తొమ్మిదో స్థానంలో నిలిచింది. చిన్న నీటిపారుదల (మైనర్ ఇరిగేషన్) పథకాలకు సంబంధించిన ఆరవ గణన రిపోర్టును కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ శనివారం రిలీజ్ చేసింది. ఈ రిపోర్టులో దేశ వ్యాప్తంగా మొత్తం 2.31 కోట్ల చిన్న నీటిపారుదల పథకాలు ఉన్నట్లు పేర్కొంది. ఇందులో 2.19 కోట్లు (94.8 శాతం) గ్రౌండ్ వాటర్, 10.21 లక్షల (5.2 శాతం) ఉపరితల జలాల స్కీమ్‌లు ఉన్నట్లు వెల్లడించింది. దేశంలో అత్యధిక మైనర్ ఇరిగేషన్ స్కీమ్‌లు ఉన్న రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ ఉందని రిపోర్టులో పేర్కొంది. తరువాత స్థానాల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ ఉన్నట్లు తెలిపింది. అలాగే ఉపరితల జలాల స్కీమ్‌లలో మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఒడిశా, ఝార్ఖండ్ మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. ఆంధ్రప్రదేశ్ తొమ్మిదో (5.1 శాతం) స్థానంలో నిలిచింది. గ్రౌండ్ వాటర్ స్కీమ్‌లలో బావులు, చేతి బోర్లు, మధ్యస్థ బోర్లు, లోతైన బోర్లు... ఉపరితల జలాల స్కీమ్‌లో ప్రవాహ, లిఫ్ట్ స్కీమ్‌లను పరిగణనలోకి తీసుకున్నట్లు కేంద్రం వెల్లడించింది. బోర్లు, బావులు వంటివి అయిన మైనర్ ఇరిగేషన్ స్కీమ్‌లు 96.6 శాతం ప్రైవేటు వ్యక్తుల చేతిలోనే ఉన్నాయని వివరించింది. తొలిసారి గ్రౌండ్ వాటర్ స్కీమ్‌లలో జెండర్ రేషియాలో గణన చేసినట్లు తెలిపింది. ఇందులో 60.2 శాతం పురుషులు, 18.1 శాతం మహిళల పేరుతో ఉన్నట్లు స్పష్టం చేసింది.

ఎపిలో గ్రౌండ్ వాటర్ స్కీమ్‌ల పెరుగుదల

మైనర్ ఇరిగేషన్ స్కీమ్‌లకు సంబంధించి ఐదో రిపోర్టు (2017ా18)తో పోల్చితో గ్రౌండ్ వాటర్ స్కీమ్‌లు 10,54,356, ఉపరితల జలాల స్కీంలు 11,90,964కు పెరిగినట్లు పేర్కొంది. అలాగే గ్రౌండ్ వాటర్ స్కీమ్‌లు పెరిగినట్లు తెలిపింది. ఐదవ రిపోర్టులో 93.7 శాతంగా ఉన్న గ్రౌండ్ వాటర్ స్కీమ్‌లు, ఆరో రిపోర్టులో 95.1 శాతానికి పెరిగిందని వెల్లడించింది. ఇదే సందర్భంలో ఉపరితల జలాల స్కీమ్‌లు 6.3 శాతం నుంచి 4.9 శాతానికి తగ్గిందని పేర్కొంది. అంటే బావులు, బోర్లపై ఆధారపడే వారి సంఖ్య పెరిగి, ప్రవాహం, లిఫ్ట్ ఇరిగేషన్‌పై ఆధారపడే ప్రజల సంఖ్య తగ్గిందని రాష్ట్రప్రభుత్వం రిపోర్టు ఇచ్చిందని తెలిపింది. ఎపిలో 1,71,301 బావులు, 1,98,162 చేతిబోర్లు, 2,37,713 మధ్యస్థ బోర్ బావులు, 5,25,593 లోతైన బోర్లు, 47,590 ఉపరితల ప్రవాహాలు, 10,605 ఉపరితలం నుంచి లిఫ్ట్ చేసే పథకాలు ఉన్నట్లు వివరించింది.

ష్... గప్‌చుప్ !

- మూడు బిల్లులపై అంతా రహస్యమే
- ఆ 'ఇద్దరు' చెప్పిందే వేదం
- సంప్రదింపుల ఊసే లేదు
- పారదర్శకతకు చోటే లేదు

న్యూఢిల్లీ : బ్రిటీష్ కాలం నాటి ఐపిసి, సిఆర్‌పిసి సెక్షన్లతో పాటు ఎవిడెన్స్ చట్టం స్థానంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మూడు బిల్లులను సమీక్షించేందుకు హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ గురువారం నుంచి సమావేశమైంది. ఈ కమిటీ 2020లో ఏర్పడినప్పటి నుంచీ అంతా రహస్యమే. సిఫారసులు చేయడంలోనూ, బిల్లుల రూపకల్పనలోనూ సభ్యులు కాని ఇద్దరు వ్యక్తులు... సొలిసిటర్ జనరల్ (ఎస్‌జీ) తుషార్ మెహతా, అడిషనల్ సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) సూర్యప్రకాష్ వి.రాజు తెర వెనుక కీలకపాత్ర పోషిస్తుంటారని విశ్వసనీయ వ్యక్తులు మీడియాకు తెలిపారు. వీరిలో రాజు గుజరాత్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసి, 2020 జూలైలో సుప్రీంకోర్టు ఏఎస్‌జీగా నియమితులయ్యారు. సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసులో అమిత్ షా పక్షాన వాదించారు. సభ్యులు కాని వ్యక్తులను బిల్లుల రూపకల్పనకు ఎందుకు అనుమతిస్తున్నారన్న ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పరు. దీనికి జవాబు చెప్పాల్సింది హోం మంత్రిత్వశాఖ మాత్రమేనని కమిటీ సభ్యుడొకరు వ్యాఖ్యానించారు. బిల్లుల్ని ప్రవేశపెట్టిన సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ వీటిని ఖరారు చేయడానికి ముందు విస్తృత సంప్రదింపులు జరిపామని చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, ముఖ్యమంత్రులు, గవర్నర్లు... ఇలా 18 రాష్ట్రాలు, ఆరు కేంద్ర పాలిత ప్రాంతాలు, సుప్రీంకోర్టు, 16 హైకోర్టులు, ఐదు న్యాయ సంస్థలు, 22 లా యూనివర్సిటీలు, 142 మంది ఎంపీలు, 270 మంది ఎమ్మెల్యేలతో పాటు ప్రజల నుండి కూడా అభిప్రాయాలు తెలుసుకున్నామని వివరించారు. అయితే ఆయా వ్యక్తులు, సంస్థల అభిప్రాయాలను మాత్రం ప్రజలకు బహిర్గతం చేయలేదు. క్రిమినల్ చట్టాలలో సంస్కరణలపై హోం మంత్రిత్వ శాఖ కమిటీ ఇచ్చిన తుది నివేదికలోని అంశాలను ఈ బిల్లుల్లో చేర్చారు. అయితే ఆ నివేదికను కూడా బయటపెట్టలేదు.

ఎందుకీ హడావిడి? : ప్రతిపక్షం

మూడు బిల్లులను హడావిడిగా, ఎటువంటి సంప్రదింపులు జరపకుండా, పారదర్శకత లేకుండా పార్లమెంటులో ప్రవేశపెట్టడంపై ప్రతిపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. పైగా విస్తృత సంప్రదింపుల కోసం స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని సెప్టెంబర్‌కు వాయిదా వేయాలని కోరినా పట్టించుకోలేదని విమర్శించాయి. పైగా స్టాండింగ్ కమిటీ సమావేశం గురించి తమకు కేవలం కొద్ది రోజుల ముందు మాత్రమే సమాచారం ఇచ్చారని కొందరు సభ్యులు విమర్శించారు. తమ అభ్యంతరాలు తెలియజేస్తామని, సంప్రదింపులకు మరింత సమయం కోరతామని సమావేశానికి ముందు ఓ సభ్యుడు తెలిపారు. ఈ చట్టాలు వందేళ్ల క్రితం నాటివని, సంప్రదింపులు జరపకుండా భారీ మార్పులు చేయడం సబబు కాదని చెప్పారు.

బిల్లుల్లో ఏముంది?

ఈ మూడు బిల్లుల్లోని నిబంధనలు రాష్ట్రాలకు విశేషాధికారాలు కట్టబెడుతున్నాయి. క్రిమినల్ నేరాలకు సంబంధించి రాష్ట్రాలు తమ చట్టసభలలో ప్రత్యేక చట్టాలు ప్రవేశపెట్టవచ్చు. భావ ప్రకటనా స్వేచ్ఛకు కళ్లెం వేసే నిబంధనలను ఈ బిల్లుల్లో చేర్చారు. పోలీసుల అధికారాలను పెంచారు. పోలీస్ కస్టడీ సమయాన్ని 15 రోజుల నుండి 40 రోజులకు లేదా 60 రోజుల వరకూ పెంచే వీలు కల్పించారు.

ఏమిటీ కమిటీ ?

ఐపిసి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, సీఆర్‌పీసీ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, ఎవిడెన్స్ చట్టం స్థానంలో భారతీయ సాక్ష్య బిల్లులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ నెల 11న పార్లమెంట్ సమావేశాల చివరి రోజున హడావిడిగా ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. వీటిపై సంప్రదింపులు జరిపి, నివేదిక అందజేసేందుకు స్టాండింగ్ కమిటీకి పంపాలని ఆయన స్పీకర్‌ను కోరారు. ఈ నెల 18న స్పీకర్‌ను సంప్రదించిన అనంతరం రాజ్యసభ ఛైర్మన్ బిల్లులను స్టాండింగ్ కమిటీకి పంపారు. నివేదిక ఇచ్చేందుకు బిజెపి ఎంపీ బ్రిజ్‌లాల్ నేతృత్వంలోని స్టాండింగ్ కమిటీకి మూడు నెలల సమయం ఇచ్చారు. ఈ కమిటీలో 27 మంది ఉభయ సభల ఎంపీలు సభ్యులుగా ఉన్నారు.

విజ్ఞాన విజయాలపై మతతత్వ ముద్ర

(మొదటి పేజీ తరువాయి)

ప్రజ్ఞాన్ రోవర్ గత మూడు రోజులుగా సాగిస్తున్న అన్వేషణకు సంబంధించిన వివరాలను శాస్త్రవేత్తలు ప్రధానికి తెలియజేశారు. చంద్రయాన్ 3 ల్యాండింగ్ ఎలా జరిగిందీ, ల్యాండర్ నుంచి రోవర్ బయటకు ఎలా వచ్చిందీ వీడియోల ద్వారా ఆయనకు వివరించారు. తర్వాత ఇస్రో చైర్మన్ సోమనాథ్ ప్రధానికి చంద్రయాన్ 3 మోడల్‌ను బహూకరించారు. రోవర్ తీసిన చంద్రుడి ఉపరితలానికి సంబంధించిన ఫోటోను ప్రధానికి జ్ఞాపికగా అందజేశారు.

"ఒకవైపు విక్రమ్‌పై ఉన్న నమ్మకం, మరోవైపు ప్రజ్ఞాన్ ధైర్యంతో మన మేధస్సు నిరంతరం చంద్రుడిపై చెరగని ముద్రలు వేస్తోంది. వివిధ కెమెరాలతో తీసిన ఫోటోలు అద్భుతంగా ఉన్నాయి." అని ప్రధాని అన్నారు.

"నేను దక్షిణాఫ్రికాలో ఉన్నా. తర్వాత గ్రీస్ వెళ్లాను. నా మనసు మాత్రం పూర్తిగా మీతోనే ఉంది. కానీ, అప్పుడప్పుడు నేను మీకు అన్యాయం చేస్తున్నానేమో అనిపించిందని అన్నారు. మీరు దేశాన్ని ఎంత ఎత్తుకు తీసుకెళ్లారంటే. ఇది మామూలు విజయం కాదు.. ఈ అనంత అంతరిక్షంలో భారత శాస్త్రవేత్తల సామర్థ్యానికి ఇదొక తిరుగులేని తార్కాణం. ఇండియా ఈజ్ ఆన్ ద మూన్.." అంటూ మోదీ ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు.

ఆగస్ట్ 23 ఇకపై జాతీయ అంతరిక్ష దినోత్సవం

"ఆగస్ట్ 23న భారత్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగిడింది గనుక ఇక ఇప్పటి నుంచి, ఈ రోజుని భారత్‌లో జాతీయ అంతరిక్ష దినోత్సవంగా నిర్వహించుకుందాం" అని ప్రధానమంత్రి ప్రకటించారు. శాస్త్రవేత్తలు మేకిన్ ఇండియా కార్యక్రమాన్ని చంద్రుడిపైకి తీసుకెళ్లారని అభినందించారు.

చంద్రుడిపై ప్రజ్ఞా రోవర్ చక్కర్లు కొడుతున్న చిత్రం

50 నిమిషాల పాటు ప్రసంగం

తన ప్రసంగం మధ్యమధ్యలో ప్రధాని ఇస్రో శాస్త్రవేత్తల విజయాన్ని తలుచుకుని భావోద్వేగానికి గురయ్యారు.భారత్ చంద్రయాన్ 3 మిషన్ భూమి ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి కూడా సాయం చేస్తుందని ప్రధాని ఆకాంక్షించారు. మోదీ ఇస్రో కమాండ్ సెంటర్‌లో దాదాపు 50 నిమిషాల పాటు ప్రసంగించారు. 21వ శతాబ్దంలో ప్రపంచంలోని పెద్ద పెద్ద సమస్యలను భారత్ పరిష్కరిస్తుందని, మన సాంకేతిక, శాస్త్రీయ ఆలోచనలను ప్రపంచమంతా అంగీకరిస్తుందని ప్రధాని అన్నారు.

చంద్రయాన్ మహాభియాన్ అనేది కేవలం భారత్ విజయం మాత్రమే కాదని, మొత్తం మానవాళి సాధించిన విజయంగా ప్రధాని అభివర్ణించారు. మన మిషన్ చేపట్టే అన్వేషణ చంద్రుడిపైకి వెళ్లేందుకు అన్ని దేశాలకు సరికొత్త దారులు తెరుస్తుందన్నారు. కేవలం చంద్రుడి రహస్యాలు తెలుసుకోవడమే కాకుండా, భూమిపై ఉన్న సమస్యల పరిష్కారానికి ఇది సాయం చేస్తుందని మోదీ తెలిపారు.

చంద్రుని దక్షిణ ఉపరితలానికి 70డిగ్రీల కోణానికి సమీపంలో బుధవారం సాయంత్రం 6.04గంటలకు ల్యాండర్ మాడ్యూల్ దిగింది. చంద్రునిపై ఒక రోజు అంటే భూమిపై మనకు 14 రోజులతో సమానం. చంద్రునిపై సూర్యోదయం సమయంలో ల్యాండ్ అయిన లాండర్, రోవర్‌లు పలు శాస్త్రీయ ప్రయోగాలు చేపట్టనున్నాయి.

ప్రయాణం ఆరంభించిన ప్రజ్ఞా

దక్షిణ ధ్రువం వద్ద చంద్రుని రహస్యాల అన్వేషణలో భాగంగా ప్రజ్ఞా రోవర్ జాబిల్లి ఉపరితలంపై 8మీటర్లు ప్రయాణించిన తాజా వీడియోను ఇస్రో శుక్రవారం విడుదల చేసింది. మొత్తంగా 500మీటర్లు దూరం ప్రయాణించే సామర్థ్యం రోవర్ స్వంతం. బిలాలతో నిండి వున్న ఉపరితలంపై రోవర్ కదలడాన్ని 40సెకన్లు నిడివి వున్న ఈ వీడియోలో చూడవచ్చు. ఆ దారి పొడుగునా రోవర్ చక్రాల గుర్తులు కనిపిస్తున్నాయి. వెనుకవైపున్న విక్రమ్ ల్యాండర్ ఇదంతా వీడియో తీసి పంపింది. ల్యాండర్ నుండి రోవర్ కిందకు జారడం కూడా వీడియోలో కనిపిస్తోంది. రోవర్ నిర్వహించే రెండు సైన్స్ ప్రయోగాలు కూడా ఆరంభమయ్యాయని ఇస్రో తెలిపింది. "శివశక్తి పాయింట్ చుట్టూ ప్రజ్ఞా రోవర్ తిరుగుతూ చంద్రుని దక్షిణ ధృవంపై గల రహస్యాలను అన్వేషిస్తోంది." అని ఇస్రో, ఎక్స్‌లో ట్వీట్ చేసింది.

జైరామ్ రమేష్‌తో వడ్డే భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైరామ్ రమేష్‌తో ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు నేతృత్వంలోని ప్రతినిధుల బృందం శనివారం ఢిల్లీలో భేటీ అయ్యింది. ఈ సందర్భంగా రైతాంగ సమస్యలపై సంయుక్త కిసాన్ ఆధ్వర్యంలో పోరాడుతున్న సి2ప్లస్ 50 శాతం చట్టబద్ధత, ఎమ్ఎస్‌పి అమలు ఆవశ్యకత, ఎలక్ట్రిసిటీ బిల్లుల వల్ల నష్టాలు, తదితర అంశాల గురించి ప్రతినిధుల బృందం ఆయనకు వివరించింది. రైతాంగ సమస్యలను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని జైరామ్ రమేష్ హామీ ఇచ్చారు. ప్రతినిధి బృందంలో అఖిల భారత విద్యుత్ ఇంజినీర్ల సమాఖ్య పాట్రన్ కె అశోక్‌రావు, కెఎల్ రావు ఫౌండేషన్ అధ్యక్షులు కె విజయ్‌రావు ఉన్నారు.

నోడల్ అధికారుల నియామకాలేమయ్యాయి ?

- ద్వేషపూరిత ప్రసంగాలపై స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ద్వేషపూరిత ప్రసంగాలపై రాష్ట్రాల నోడల్ అధికారుల నియామకాలపై స్టేటస్ రిపోర్టు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇటీవల హర్యానా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ముస్లిములను సామాజిక బహిష్కరణకు పిలుపునిచ్చిన నేపథ్యంలో విద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ద్వేషపూరిత ప్రసంగాలు, హింసాకాండను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, అందుకు ఢిల్లీ, దేశ రాజధాని ప్రాంతంలోని రాష్ట్రాలు పోలీసు సిబ్బందిని మోహరింపజేయడం, సిసిటివిల ఏర్పాటు, వేదిక వద్ద చేసిన ప్రసంగాల వీడియోగ్రఫీని ఏర్పాటు చేయాలని ఈ నెల ప్రారంభంలో ధర్మాసనం ఆదేశించింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ద్వేషపూరిత ప్రసంగాలను పరిష్కరించడానికి దేశవ్యాప్తంగా యంత్రాంగాన్ని బలోపేతం చేయడాన్ని పరిగణనలోకి తీసుకునేలా ధర్మాసనం ఆదేశించింది.

మొదటి చర్యగా, తెహసీన్ పూనావాలా దాఖలు చేసిన పిటిషన్‌లో 2018 నాటి తీర్పు మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అనుసరించాయో లేదో తెలుసుకోవాలని ధర్మాసనం పేర్కొంది. గోసంరక్షక గ్రూపుల మాబ్ లిన్చింగ్ (మూకసామ్యం), ద్వేషపూరిత నేరాలు పెరుగుతున్న సందర్భాల నేపథ్యంలో ఈ తీర్పు ఇచ్చింది. దేశంలోని ప్రతి జిల్లాకు పోలీసు సూపరింటెండెంట్ (ఎస్‌పి) స్థాయికి తగ్గని నోడల్ అధికారిని నియమించాలని కోర్టు ఆదేశించింది. నోడల్ అధికారుల నియామకానికి సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంహెచ్ఎ) సమాచారాన్ని తీసుకోవాలని, మూడు వారాల్లో స్టేటస్ రిపోర్టు దాఖలు చేయాలని న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టితో కూడిన ధర్మాసనం పేర్కొంది. ద్వేషపూరిత ప్రసంగాల కేసు డైరీ కూడా నోడల్ అధికారులు నిర్వహించాలని, 2018 తీర్పు ప్రకారం ఇప్పటికే ఏర్పాటు చేసిన యంత్రాంగాన్ని బలోపేతం చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఈ ఉత్తర్వుతో నోడల్ అధికారి లేని రాష్ట్రాలు, జిల్లాలు ఎంత ప్రభావవంతంగా ఉన్నాయో తెలుసుకోవాలని ధర్మాసనం సూచించింది. ప్రతి జిల్లాలో ద్వేషపూరిత ప్రసంగాలను రికార్డ్ చేయాలని నోడల్ అధికారులను ఎలా అడగవచ్చో, సిసిటివిలను ఇన్‌స్టాల్ చేయడంతో నోడల్ అధికారికి, ద్వేషపూరిత ప్రసంగాలను నివేదించడం గురించి పోలీసులకు అవగాహన కల్పించడంతో ఈ చర్యకు సహాయపడవచ్చు అనే దానిపై మార్గదర్శకాలను కూడా ప్రతిపాదించాలని ధర్మాసనం కేంద్రాన్ని కోరింది. మతపరమైన ఉద్రిక్తత హింసకు దారితీసే ద్వేషపూరిత ప్రసంగాల వీడియోల ప్రసరణ కూడా రికార్డు చేయాలని ధర్మాసనం సూచించింది. ద్వేషపూరిత ప్రసంగాలు, నేరాల సంఖ్య ఐదు, ఆరు కంటే ఎక్కువగా ఉన్న జిల్లాల్లో పరిస్థితిని మెరుగ్గా నిర్వహించడం, పర్యవేక్షించడం కోసం ఆ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ధర్మాసనం ప్రతిపాదించింది.

'లెటర్ ఆఫ్ లా అమలవుతుందని నిర్ధారించడానికి సమర్థవంతమైన ఆచరణాత్మక చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము' అని ధర్మాసనం పేర్కొంది. పైన పేర్కొన్న మార్గాలపై ముసాయిదా మార్గదర్శకాలను రూపొందించి, కోర్టుకు సమర్పించాలని కేంద్రం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ (ఎఎస్జి) కెఎం నటరాజ్‌ను కోరారు. నోడల్ అధికారులపై రాష్ట్రాల నుండి డేటాను కంపైల్ చేయడానికి ఎఎస్‌జి మరింత సమయం కోరారు. సమాచారం ఇవ్వడంలో విఫలమైన రాష్ట్రాల గురించి తెలియజేయాలని ధర్మాసనం కోరింది. తదుపరి విచారణ తేదీలోగా ఈ విషయంలో సూచనలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలకు హాజరయ్యే న్యాయవాదులను కూడా కోరింది.

పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పియుసిఎల్) తరపున సీనియర్ న్యాయవాది సంజయ్ పారిఖ్ ద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు ఆయన రూపొందించిన కొన్ని సూచనలను సమర్పించారు. తదుపరి తేదీలోగా పరిగణించేందుకు కోర్టు అంగీకరించింది. మరో పిటిషనర్ షాహీన్ అబ్దుల్లా తరపున న్యాయవాది నిజాం పాషా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తుందని కోర్టుకు తెలిపారు. ద్వేషపూరిత ప్రసంగాలపై సుమోటోగా ఫిర్యాదు నమోదు చేయాలని అధికారులను ఆదేశిస్తూ, ఈ ఆదేశాలను పాటించడంలో విఫలమైన నేరస్తులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తూ గత ఏడాది అక్టోబరు 21న సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ఆయన ప్రస్తావించారు. ల

ధరలు, నిరుద్యోగం, విద్యుత్ భారాలపై 30 నుంచి సిపిఎం సమరభేరి

(మొదటి పేజీ తరువాయి)

అంటే బిల్లు 100 శాతం పెరిగిందని ఇంత పెద్దఎత్తున భారాలు పడుతుండటంతో పరిశ్రమలు కూడా మూతబడుతున్నాయని చెప్పారు. ఇవి చాలదన్నట్లు వ్యవసాయ మోటార్లకు, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. ట్రూఅప్, ఫ్యూయల్ సర్‌ఛార్జి పేరుతో ఎప్పుడో వాడుకున్న విద్యుత్‌కు ఇప్పుడు భారాలు వేస్తున్నారని, అద్దె ఇళ్లలో ఉండే సామాన్యులకు ఇది పెనుభారంగా మారుతోందని వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా చేసిన ఆందోళనలను, ఆయన తండ్రి రాజశేఖరరెడ్డి చేసిన దీక్షలను గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే తన సొంత కంపెనీలకే వాటాలు కట్టబెడుతూ దోచుకుంటున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లను అదానీ కంపెనీల నుండి కొనుగోలు చేస్తున్నారని వివరించారు. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలపై ప్రేమ ఉంటే ట్రూఅప్, సర్‌ఛార్జీలను రద్దు చేస్తున్నట్లు విద్యుత్ అమర వీరుల దినోత్సవమైన ఆగస్టు 28న ప్రకటించాలని, భారాలపై ప్రజల ఆగ్రహానికి గురికాకముందే కేంద్రం విధిస్తున్న షరతులను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించాలని డిమాండు చేశారు.

భారత్‌మాల పేరుతో అదానీ భూదోపిడీపై విచారణకు డిమాండ్

భారత్‌మాల పేరుతో జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వాలు లక్షల ఎకరాలు సేకరించి వాటిని అదాని కంపెనీల రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు కట్టబెడుతున్నాయని శ్రీనివాసరావు విమర్శించారు. ఇదే విషయాన్ని కాగ్ కూడా వేలెత్తి చూపిందన్నారు. రూ.10 లక్షల కోట్లతో రెండు దశల్లో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో మొదటిదశలో రూ.6.5 లక్షల కోట్లతో చేపడుతున్న పనుల్లో రాష్ట్రంలో వేల ఎకరాలు తీసుకుంటున్నారని, దీనిలో విజయనగరం జిల్లాలో 1500 ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 1000 ఎకరాలు ఇలా అవసరానికి మించి తీసుకుంటున్నారని తెలిపారు. జాతిసంపదను కార్పొరేట్ల చేతుల్లో పెట్టే కేంద్రం విధానాలు తిప్పికొట్టాలని కోరారు. చెన్నై-విశాఖపట్నం, చెన్నై-బెంగుళూరు, బెంగుళూరు -ముంబయి పారిశ్రామిక కారిడార్లోనూ లక్షల ఎకరాలు తీసుకుంటున్నారని అన్నారు. ఎకరాకు రూ.1.40 కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.20 లక్షల నుండి రూ.25 లక్షలు మాత్రమే ఇస్తున్నారని, అధికారులు కూడా దీనిలో భాగస్వామ్యమై రైతులను బెదిరిస్తున్నారని చెప్పారు. నిరాకరిస్తున్న వారి భూములను బలవంతంగా లాగేసుకుంటున్నారని తెలిపారు. వాస్తవంగా భూములు సేకరిస్తే వాటిపై ఆధారపడిన కూలీలకూ పరిహారం చెల్లించాలని, అయినా ప్రభుత్వాలు వారిని నిర్లక్ష్యంగా వదిలేశాయన్నారు. దీనిపై కేంద్రం స్పందించి జాయింట్ పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలని డిమాండు చేశారు. ప్రభుత్వాల ఈ విధానాలను ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు.

45 రోజుల పాటు ప్రజల్లోకి

- బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో కార్యక్రమం
- ఇసుక దోపిడీపై సత్యాగ్రహం పేరిట పోరాటం
- టిడిపి శ్రేణులకు చంద్రబాబు పిలుపు

'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ' బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ' పేరుతో సెప్టెంబరు 1 నుంచి 45 రోజుల పాటు ప్రజల్లోకి వెళ్లాలని టిడిపి శ్రేణులకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం పార్టీ ఇన్‌చార్జీలు, కీలకనేతలతో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. బూత్‌ల వారీగా రోజుకు 10 ఇళ్ల చొప్పున తిరగాలని అదే సమయంలో యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జీలు ప్రతి ఇంటికి వెళ్లి జరిగే కార్యక్రమాన్ని పరిశీలించాలన్నారు. " ప్రజావేదిక" అనే కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ఇన్‌చార్జీలు ప్రతి మండల, పట్టణ, నగర ప్రధానకేంద్రాల్లో పాదయాత్ర చేసి, డోర్‌టు డోర్ ప్రచారం చేయాలన్నారు. అదే సందర్భంలో ఆయా ప్రాంతాల్లో ఒక పబ్లిక్ మీటింగ్ పెట్టి, ఈ కార్యక్రమం ద్వారా తాము ఏమి చేయబోతున్నామో తెలియజేస్తూ ప్రజలకు ఒక నమ్మకం కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాను స్వయంగా 35 నియోజకవర్గాల్లో పర్యటిస్తానని చంద్రబాబు చెప్పారు. ఇంటింటికీ తిరిగే సమయంలో వైసిపి ప్రభుత్వం అప్పుల కోసం వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడుతున్న విషయాన్ని ప్రజలకు వివరించా లని నేతలకు సూచించారు. ఇసుక దోపిడీపై నిలదీస్తే ప్రభుత్వం సమాధానం చెప్పలేదని, రాబోయే రోజుల్లో ఇసుక సత్యాగ్రహ దీక్షలు చేపట్టాలని చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వెంకటేశ్వరస్వామిని అప్రతిష్టపాలు చేసేందుకు లిక్కర్ స్కామ్‌లో నేరాన్ని ఒప్పుకున్న వ్యక్తిని టిటిడి సభ్యునిగా నియమిస్తారా? అని ప్రశ్నించారు. బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టంతో పాటు ప్రత్యేక సబ్‌ప్లాన్ అమలు చేస్తామని నేతలు ప్రజలకు వివరించాలన్నారు. రాజకీయ రౌడీలను తుద ముట్టించే బాధ్యత తాను తీసుకుంటానని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, పార్టీ మాజీ అధ్యక్షులు కిమిడి కళా వెంకటరావు, తెలుగు మహిళాధ్యక్షురాలు వంగలపూడి అనిత, గోళ్ల బుచ్చయ్య చౌదరి, వర్ల రామయ్య, బోండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనందబాబు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇంటర్నెట్ సౌకర్యం

- గౌతమ్ రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు కూడా తక్కువ ధరకే ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎపి ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి తెలిపారు. ఇంటర్నెట్, టివి, టెలిఫోన్ సౌకర్యాలను తక్కువ ధరకే అందించే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. కర్నూలు కలెక్టరేట్‌లో ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం ఎపి ఫైబర్ నెట్ సేవలను సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు అందించడం జరుగుతోందన్నారు. దీనిని మరింత విస్తరించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన డిజిటల్ ప్రసారాలను కూడా తమ నెట్ ద్వారా అందించేలా అనేక ప్యాకేజీలను పెట్టినట్లు చెప్పారు. కొత్తగా రిలీజ్ అయ్యే సినిమాలను థియేటర్లకు వెళ్లకుండా నేరుగా తమ ఫైబర్ నెట్ ద్వారా ప్రజలు చూసేలా ప్రొడ్యూసర్లతో చర్చలు కూడా జరిపినట్లు తెలిపారు. త్వరలోనే ఈ సేవలు కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఎమ్మెస్ ఆపరేటర్లు ఎపి ఫైబర్ నెట్ డిజిటల్ ప్రసారాలను ప్రజలకు అందేలా సమీక్షలు కూడా చేసినట్లు తెలిపారు. ప్రయివేటు సంస్థలు కూడా తమకు అవసరమైనటువంటి బల్క్ నెట్ సౌకర్యాన్ని పొందేలా అనేక ప్లాన్లను పెట్టామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని మరింత నాణ్యమైన ఇంటర్నెట్ సౌకర్యాలను పొందాలని ఆయన కోరారు.

డిఎస్‌పికి వినతి పత్రం అందజేస్తున్న ఐద్వా నాయకులు

పసిబిడ్డలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం : ఐద్వా

ప్రజాశక్తి-కనిగిరి (ప్రకాశం జిల్లా)

మహిళలు, పసిబిడ్డలకు రక్షణ కల్పించలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. ఈ నెల 21న ప్రకాశం జిల్లా కనిగిరి మండలం నేలటూరి గొల్లపల్లి వద్ద తండ్రి చేతిలో అతి కిరాతకంగా హత్యకు గురైన చిన్నారి మంజులకు మద్దతుగా కనిగిరి పట్టణంలో జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మద్యం ఓ సామాజిక రుగ్మతగా మారిపోయిందన్నారు. ఫలితంగా హింస, దాడులు పెరిగిపోతున్నాయని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. 2024 కల్లా సంపూర్ణ మద్యనిషేధం అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. చిన్నారి మంజులను మద్యానికి బానిసైన తన తండ్రి దారుణంగా హత్య చేసేందుకు ఒడిగట్టాడని, ఇందుకు దోషి రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. అత్యంత కిరాతకంగా కూతురిని హత్య చేసిన వెంకటేశ్వర్లును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మంజుల కుటుంబసభ్యులకు ఆర్థిక సహకారంతో పాటు ఉద్యోగ అవకాశాన్ని కల్పించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం డిఎస్‌పి రామరాజుకు వినతిపత్రం అందజేశారు. తదుపరి వెలిగండ్ల మండలం పద్మాపురంలో చిన్నారి మంజుల కుటుంబసభ్యులను ఆమె కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఐద్వా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా అధ్యక్షులు ఎస్‌డి షర్మిల పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రులకు ఎన్ఎబిహెచ్ గుర్తింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తొలిసారిగా రాష్ట్రంలో రెండు ప్రభుత్వాస్ప త్రులకు ఎన్ఎబిహెచ్ గుర్తింపు లభించింది. విశాఖలోని గవర్నమెంటు మెంటల్ కేర్ ఆస్పత్రి, హాస్పిటల్ ఫర్ చెస్ట్ డిసీజెస్‌కు నేషనల్ అక్రిడియేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్ (ఎన్ఎబిహెచ్) మంజూరు చేసింది. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో భాగంగా ఉన్న ఎన్ఎబిహెచ్ నాణ్యతా ప్రమాణాలను బట్టి ఆస్పత్రులకు గుర్తింపు ఇస్తుంది. 10 చాప్టర్లు 100 ప్రమాణాలకు కలిగిన ఈ విభాగం 503 లక్ష్యాలతో పనిచేస్తుంది. రాష్ట్రంలో అన్ని టీచింగ్ ఆస్పత్రులు, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు పిహెచ్‌సి, యుహెచ్‌సి, సిహెచ్‌ఎస్, విహెచ్‌సిలలో సైతం జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2022–23 సంవత్సరంలో జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాలను 2,041 ఆరోగ్య కేంద్రాలు సాధించగా, అందులో 452 ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. ఈ విషయంలో ఎపి మొదటిస్థానంలో ఉంది.

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ట్రిబ్యునల్

కర్నూలులో ప్రారంభించిన జస్టిస్ కృష్ణమోహన్

వక్ఫ్ ఆస్తుల పరి రక్షణలో ప్రజలకు సత్వర న్యాయం అందించేలా వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ పని చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి,కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఆకాంక్షించారు. కర్నూలు లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్‌ను శనివారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భం గా కృష్ణమోహన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన కర్నూలులో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ట్రిబ్యునల్‌ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే కర్నూలులో లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ కమిషన్, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వంటి సంస్థలు ఏర్పాటయ్యాయని, వీటికి అదనంగా వక్ఫ్ బోర్డ్ ట్రిబ్యునల్ కూడా చేరిందన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, సంబంధిత అంశాలలో సమర్థవంతంగా న్యాయం అందించాలన్నదే వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ లక్ష్యమని తెలిపారు. అందరి సహకారంతో ఈ

ట్రిబ్యునల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కృష్ణమోహన్

హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి, కర్నూలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి ఎన్.శ్రీనివాసరావు, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎఎండి. ఇంతియాజ్, జిల్లా కలెక్టర్ జి.సృజన, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ట్రిబ్యునల్ ఛైర్మన్ జి.భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో మత ప్రచారం చేస్తే కఠిన చర్యలు

- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ అప్పారావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాఠశాలల్లో ఉపాధ్యాయులు వివిధ మతాలకు, కులాలకు అతీతంగా విద్యాబోధన చేపట్టాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కాలంలో కొన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులు మత ప్రచారాలు చేస్తుండటంతోపాటు కులాల ప్రస్తావన తీసుకొస్తున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందన్నారు. ఏ విధమైన మత ప్రచారాలను పాఠశాలల్లో బోధించడం చేయకూడదని, నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేసినట్లయితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు, నీతి, న్యాయం, సేవా గుణం వంటివి నేర్పించాలన్నారు. విద్యార్థులు సున్నిత మనస్తత్వం కలిగి ఉంటారని, వారి మనసులో కుల, మత, వర్గ భేదాలు వంటి బీజాలు నాటకుండా చూడాలని, వారి మనోభావాలు దెబ్బతినేలా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ప్రవర్తించరాదని పేర్కొన్నారు.

మౌలికాభివృద్ధిపై ఆరా

- 2014–15 నుంచి వివరాలివ్వాలన్న నాబార్డ్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో అమలు జరుగుతున్న మౌలికాభివృద్ధి పనులపై నాబార్డ్ ఆరా తీస్తోంది. తాము అనేక రంగాల్లో అభివృద్ధికి రుణాలు ఇస్తున్నామని, వాటి పురోగతి వివరాలు సమర్పించాలని రాష్ట్ర అధికారులకు ఆ సంస్థ లేఖ రాసింది. ఈ లేఖతోపాటు ప్రత్యేకంగా ఒక నమూనాను కూడా పంపించి ఆ మేరకు వివరాలు ఇవ్వాలని సూచించింది. రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నబార్డ్ నుంచి వేల కోట్లు రుణాలుగా వస్తున్నాయి. ఇందులో వ్యవసాయ అనుబంధ రంగాలు, గ్రామీణాభివృద్ధి, రోడ్లు, నీటిపారుదల వంటి అనేక రంగాల్లో మౌలికాభివృద్ధికోసం రుణాలను నాబార్డు ఇస్తోంది. అయితే అవి ఏవిధంగా ఖర్చు అవుతున్నాయన్న దానితో పాటు పనుల పురోగతి విషయంలోనూ ఎటువంటి స్పష్టత లేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే 2014–15 ఆర్థిక సంవత్సరం నుండి నుంచి 2022–23 వరకు వివరాలు పంపాలని నాబార్డ్ కోరింది.

ఇదే సమయంలో గ్రామీణ మౌలికాభివృద్ధికి సంబంధించి కూడా బడ్జెట్ కేటాయింపులు, వ్యయం చెప్పాలని, రోడ్ల కోసం ఎంత ఖర్చు చేశారు, వంతెనల పనులు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, మైక్రో ఇరిగేషన్ పనులు, భూసార పరిరక్షణ, వరద నివారణ, వాటర్‌షెడ్ పనులు, మార్కెట్ యార్డ్, గోదాముల నిర్వహణ, మార్కెటింగ్ మౌలికాభివృద్ధి, విత్తన విధానం, ఫిషింగ్ హార్బర్లు, జెట్టీల నిర్మాణ పనులతోపాటు, విద్యుత్ రంగానికి సంబంధించి సౌర, పవన విద్యుత్ రంగాల అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, తాగునీటి వనరుల అభివృద్ధితోపాటు మరికొన్ని ఇతర రంగాల్లో చేపడుతున్న మౌలికాభివృద్ధి చర్యలను కూడా వివరించాలని నాబార్డ్ కోరింది.

బిజెపి నుంచి దేశాన్ని కాపాడుకుందాం : కె రామకృష్ణ

ప్రజాశక్తి-మంగళగిరి, తుళ్లూరు (గుంటూరు జిల్లా)

బిజెపి నుండి దేశాన్ని, వైసిపి నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. 'రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి' అనే నినాదంతో సిపిఐ ఆధ్వర్యంలో విశాఖపట్నం నుండి బయలుదేరిన బస్సు యాత్ర శనివారం గుంటూరు జిల్లా మంగళగిరికి చేరుకుంది. అక్కడి నుంచి రాజధాని గ్రామాలైన కృష్ణాయపాలెం, వెంకటపాలెం, మందడం, వెలగపూడి మీదుగా తుళ్లూరుకు చేరుకుంది. మంగళగిరిలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ.. మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని అన్నారు. లెక్కలేనన్నిసార్లు పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు పెంచేశారని, వీటివల్ల నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, నియంత్రించే స్థితిలో కేంద్ర ప్రభుత్వం లేదని తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కార్పొరేట్లకు అమ్మే ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలపై అనేక భారాలను మోపారన్నారు. గత నాలుగు నెలల్లో రూ.33 వేల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభలో జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు జి.ఈశ్వరయ్య, జి కోటేశ్వరరావు, సిపిఐ నియోజకవర్ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం తుళ్లూరులో అమరావతి రైతులతో రామకృష్ణ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో వ్యవసాయం, ఐటి సెక్టార్, పారిశ్రామిక, నీటిపారుదల తదితర రంగాల్లో రాష్ట్రం భ్రష్టు పట్టిందన్నారు. అమరావతే రాష్ట్ర రాజధానని బస్సు యాత్ర ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అసైన్డ్ రైతులకు కౌలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్‌మోహన్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని తెలిపారు.

రాజధాని గ్రామం తుళ్లూరులో పర్యటిస్తున్న సిపిఐ నేతలు

ఇళ్ల బకాయిలు చెల్లించేదెప్పుడో?

- ఐదేళ్లుగా నాలుగు లక్షల మందికి పెండింగ్
- సకాలంలో చెల్లించని టిడిపి ప్రభుత్వం
- రెండు పర్యాయాలు వెరిఫికేషన్ చేసినా తేల్చని వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

- బూర్జ మండలం వావం పంచాయతీకి చెందిన వై.శాంతికుమారికి 2018లో ఇల్లు మంజూరైంది. ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం కింద అప్పటి ప్రభుత్వం రూ.రెండు లక్షలు ఇస్తామని చెప్పింది. మొదటి విడతగా రూ.70 వేలు అందించింది. తాను మరో రూ.2 లక్షలు అప్పు చేసి రూఫ్ లెవల్ వరకూ ఆమె ఇంటిని నిర్మించుకున్నారు. ఆ తర్వాత అప్పు పుట్టకపోవడం, బిల్లు అందకపోవడంతో ఇంటి నిర్మాణాన్ని అర్ధాంతరంగా ఆపేశారు. చేసిన అప్పునకు నూటికి రూ.1.50 చొప్పున వడ్డీ ఇప్పటికీ కడుతూనే ఉన్నారు. ప్రభుత్వం డబ్బులు ఇస్తే ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు కళ్లు కాయలు కాసేలా ఆమె ఎదురుచూస్తున్నారు.
- ఇదే మండలం తుడ్డలికి చెందిన పి.ఆచారికి 2017లో ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసింది. ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం కింద రూ.రెండు లక్షలు ఇస్తామని చెప్పడంతో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇల్లు మంజూరు కావడంతో ప్రభుత్వం ఎప్పటికైనా డబ్బులు ఇస్తుందన్న నమ్మకంతో అప్పు చేసి రూఫ్ లెవల్ వరకు నిర్మించాడు. ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడంతో స్లాబ్ వేసేందుకు డబ్బులు లేక రేకులతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారు.
- ఇంటి బిల్లులు రాక అప్పులు పాలైన పరిస్థితి వీరిద్దరికే పరిమితం కాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది.

బూర్జ మండలం తుడ్డలిలో డబ్బులు లేక రేకులతో నిర్మించిన ఇల్లు

రాష్ట్ర వ్యాప్తంగా 2017–19 కాలంలో ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం కింద సుమారు నాలుగు లక్షల మందికి గృహాలు మంజూరయ్యాయి. వీటిలో 1.50 లక్షలు స్కీమ్ ఒకటి కాగా, మరొకటి రూ.రెండు లక్షల స్కీమ్. వాటిలో ఇళ్లు మంజూరై ఒక్క రూపాయి కూడా రాని వారూ, కొంతమేర డబ్బులు వచ్చిన వారూ ఉన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇళ్లను పూర్తి చేయలేకపోయారు. పునాదుల స్థాయిలో కొన్ని, రూఫ్ లెవల్‌లో కొన్ని, ఆ తర్వాత స్థాయిలో కొన్ని ఇళు నిల్చిపోయాయి. ఈలోగా ప్రభుత్వం మారింది. గత ప్రభుత్వం సకాలంలో డబ్బులు చెల్లించకపోవడం, ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం డబ్బులు చెల్లించేందుకు తొలుత నిరాకరించడం వంటి సమస్యలతో లబ్ధిదారులకు అవస్థలే మిగిలాయి.

రెండు పర్యాయాలు వెరిఫికేషన్

టిడిపి హయాంలో మంజూరైన ఇళ్లకు బిల్లులు చెల్లించేందుకు తొలుత వైసిపి ప్రభుత్వం నిరాకరించింది. లబ్ధిదారుల నుంచి ఒత్తిళ్లు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోకి తీసుకొని బిల్లులు చెల్లించేందుకు అంగీకరించింది. అయితే, టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను వెరిఫికేషన్ చేయాలని నిర్ణయించింది. అర్హులను గుర్తించేందుకు గతేడాది డిసెంబర్‌లో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సర్వే చేయించింది.

లబ్ధిదారులంతా అర్హులేనని అధికారులు నిర్ధారించారు. తాజాగా ఈ ఏడాది జూన్‌లోనూ మరోసారి పరిశీలించారు. అందులోనూ వారు అర్హులేనని తేల్చారు. దీనిపై ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటుందంటూ మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రకటనలు గుప్పిస్తున్నారు తప్ప, డబ్బులు రాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేకపోతున్నామని, వెంటనే బిల్లులు మంజూరు చేయాలని వారు కోరారు.



కాలువకు గండిపడి వృథాగా పోతున్న నీరు

'తుంగభద్ర' ప్రధాన కాలువకు గండి

ప్రజాశక్తి-బొమ్మనహాల్ (అనంతపురం)

తుంగభద్ర హెచ్ఎల్‌సి ప్రధాన కాలువకు శనివారం మరోసారి గండిపడింది. గత 15 రోజుల క్రితం అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలంలో హెచ్ఎల్‌సి కాలువకు గండి పడింది. తాజాగా కర్ణాటక రాష్ట్రం కొలగండ్ల గ్రామం 78వ కిలోమీటర్ల వద్ద గండిపడటంతో నీరు వృథా అయ్యింది. హెచ్ఎల్‌సి అధికారులు స్పందించి, నీటి ప్రవాహాన్ని తగ్గించి మరమ్మతు పనులు చేపట్టారు. ఇలా ప్రతిసారి కాలువకు గండ్లు పడి నీరు వృథా కావడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

చింతలపూడి ప్రాజెక్టు రెండేళ్లలో పూర్తి చేస్తాం

- నూజివీడులో భూకబ్జాలు, అరాచకాలపై సిట్ వేస్తాం : లోకేష్
- 2600 కిలోమీటర్లు దాటిన యువగళం పాదయాత్ర

ముసునూరు రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న లోకేష్

ప్రజాశక్తి - ముసునూరు (ఏలూరు జిల్లా)

టిడిపి అధికారంలోకి వచ్చాక రెండేళ్లలో చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి తాగు, సాగునీటి సమస్యలు తీరుస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలో రెండోరోజు శనివారం యువగళం పాదయాత్ర సాగింది. నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లి నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర ముసునూరు మీదుగా వలసపల్లి గ్రామం వరకూ కొనసాగింది. ఈ సందర్భంగా ముసునూరులో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వంలో కరెంట్ ఛార్జీలు తొమ్మిది, ఆర్‌టిసి ఛార్జీలు మూడుసార్లు పెంచారన్నారు. ఇంటి పన్ను, చెత్త పన్ను, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి మోయలేని భారాలు మోపుతోందని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సర్పంచుల గౌరవం నిలబెడతామని హామీ ఇచ్చారు. భూకబ్జాలు, ఇసుక, గ్రావెల్ దోపిడీకి నూజివీడును కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నూజివీడులో భూకబ్జాలు, ఇతర అరాచకాలపై సిట్ వేసి అవినీతిని బయటపెడతామని హెచ్చరించారు. మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్‌నకు టిడిపి హయాంలో 700 పరిశ్రమలను తీసుకొస్తే.. జగన్ పాలనను చూసి అనేక పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు పారిపోయారని తెలిపారు. ఆటో డ్రైవర్లను జగన్ ప్రభుత్వం వేధిస్తోందని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో డ్రైవర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సముద్రపురం, ముసునూరు మధ్య లోకేష్ చేపట్టిన పాదయాత్ర 2600 కిలోమీటర్లకు చేరుకోవడంతో అక్కడ శిలాఫలకం ఆవిష్కరించారు. పాదయాత్రలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ పునరావాస కేంద్రంగా టిటిడి

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు.

ఈ మేరకు ఆమె శనివారం ట్వీట్ చేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో శరత్‌చంద్రారెడ్డి పాత్రధారి అని, కేతన్ దేశాయ్ ఎంసిఐ స్కామ్‌లో దోషి అని, అటువంటి వ్యక్తులను బోర్డు సభ్యులుగా నియమించి, టిటిడి పవిత్రతను మసకబారేలా చేశారని పేర్కొన్నారు.

రాయచోటిలో ముంబై డ్రగ్స్ ముఠా

- నిందితుడితో పాటు కుటుంబసభ్యులు అరెస్టు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా రాయచోటిలో ముంబై డ్రగ్స్ ముఠా కలకలం రేగింది. ఈ నెల 17న అర్ధరాత్రి రాయచోటి పోలీసుల సహాయంతో పట్టణ పరిధిలోని ఓ ఫామ్ హౌస్‌పై ముంబై పోలీసులు దాడి చేసి నిందితుడితో పాటు కుటుంబసభ్యులను అరెస్టు చేశారు. డ్రగ్స్ కేసులోని నిందితుడికి టిడిపి నేత ఆశ్రయం కల్పించడంపై పలు అనుమానాలకు దారితీస్తోంది. ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో జిల్లాలో చర్చనీయాశంగా మారింది. పోలీసుల కథనం ప్రకారం... ముంబైలోని డ్రగ్స్ కేసులో ఏడుగురు నిందితుల్లో ఒకరు రాయచోటిలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. స్థానిక పోలీసుల సహాయంతో ఒదివీడు సమీపంలోని మామిడితోటలో ఉన్న షెడ్డు, ఫామ్ హౌస్‌పై ముంబై పోలీసులు దాడి చేశారు. నిందితుడు, అతని కుటుంబ సభ్యులను అరెస్టు చేసి ముంబైకి తరలించారు. నిందితుడికి టిడిపి నాయకుడు ఆశ్రయం కల్పించడం చర్చనీయాంశమైంది. నిందితుడి భార్య, ఇద్దరు పిల్లలు సైతం ఫాం హౌస్‌లోనే ఉన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న ప్రాంతంలో ఓ పార్శిల్ కవర్‌పై సోహెల్ భాయ్ అని పేరు రాసి ఉంది.

ముంబై పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు

వాన్‌పిక్ భూములను పరిశీలించిన నిమ్మగడ్డ

ప్రజాశక్తి-వేటపాలెం (బాపట్ల)

బాపట్ల జిల్లా వేటపాలెం మండల పరిధిలోని పుల్లారపాలెం, కటారిపాలెం ఏరియాలలో, కొత్త పట్నం మండల తీర ప్రాంతాల్లో ఉన్న వాన్‌పిక్ భూములను వాన్‌పిక్ నిర్మాణ కాంట్రాక్టర్ నిమ్మగడ్డ ప్రసాద్ శనివారం గోప్యంగా పరిశీలించారు. వాన్‌పిక్ కోసం కొనుగోలు చేసుకున్న భూములు ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయి.. క్షేత్రస్థాయిలో భూమి మీద ఎవరెవరు ఉన్నారో స్థానికులను అడిగి ఆరా తీశారు. ఆయనెవరో తెలియక సమగ్ర సమాచారం వెల్లడించడానికి ఆ ప్రాంత రైతులు నోరుమెదపకపోవటం గమనార్హం. ఆయన వెంట రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ చెన్నకేశవరెడ్డి ఉన్నారు.

సంపాదకీయం

ర్యాగింగ్ మహమ్మారి!

'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంతమంది యువకులను తనకు అప్పగిస్తే...ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అన్నాడు వివేకానంద. నేడు ప్రపంచంలో ఏ మూలన చూసినా ఆధునాతన వైజ్ఞానిక పరిశోధనలు, నైపుణ్యం గల ఉత్పత్తులలో భారతీయ యువత పాత్ర ఎంతోకొంత వుండితీరుతుంది. దేశానికి అవసరమైన ఇనుప కండరాలు, ఉక్కునరాలు, మేధోసంపత్తి కలిగిన శక్తిగా యువతను తయారుచేసే కార్ఖానాలు విద్యాలయాలు. తమను తాము పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుకుని, ఉన్నత భావాలను పెంపొందించుకునే విద్యా కేంద్రాలు విశ్వవిద్యాలయాలు. ఇక్కడ తోటి మనుషుల పట్ల, సమాజం పట్ల తమ బాధ్యతల గురించి తెలుసుకుంటారు. విశ్వవిద్యాలయాల నుంచి ఒక తరం బయటకు వచ్చిందంటే...అది ఆ సమాజానికి అదనంగా చేకూరిన అత్యున్నత వైజ్ఞానిక సంపద. సమాజంలో అంధకారాన్ని తొలగించి, కొత్త వెలుగులు నింపేందుకు విద్యే కీలకం. అలాంటి గొప్ప సంపదను ఆర్జించేందుకు కాలేజీలు, విశ్వవిద్యాలయాలకు వచ్చే విద్యార్థులే సమాజానికి, దేశ భవితకు తరగని నిధి. స్వాతంత్ర్యోద్యమం నాటి నుంచి ఇటీవల జరిగిన సిఎఎ వ్యతిరేక ఉద్యమం వరకు విద్యార్థుల భాగస్వామ్యం, త్యాగాలు దేశం గర్వించదగ్గవి. అలాంటి యువతను సమున్నతంగా తీర్చిదిద్దే విద్యాలయాల్లో ర్యాగింగ్ ఒక మహమ్మారి.

ర్యాగింగ్ అనేది విద్యాసంస్థల్లో సీనియర్ విద్యార్థులు కొత్త విద్యార్థులను వివిధ రకాల వేధింపులకు, అవమానాలకు గురిచేసే ఒకరకమైన దాడి. ఇది బాధితులను మానసికంగా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఎన్నో ఆశలను, బాధ్యతలను మోసుకుంటూ... మారుమూల పల్లెల నుంచి సైతం కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో అడుగు పెడతారు. కొత్త వాతావరణం, కొత్త పరిసరాలు, తడబడే అడుగులతో... ఏదో సాధించాలనే తపన, ఆశయాన్ని గుండెల నిండా నింపుకున్న ఆశాజీవులు వారు. ఆ తడబడే అడుగులకు సీనియర్ విద్యార్థులు బ్రేకులు వేస్తారు. ర్యాగింగ్ పేరుతో జూనియర్లను వేధించడం, అవమానించడం వంటి వికృత చర్యలకు పాల్పడుతుంటారు. 'కొంతమంది కుర్రవాళ్లు/ పుట్టుకతో వృద్ధులు/ పేర్లకీ పకీర్లు/ పుకార్లకీ నిబద్ధులు.../ తాతగారి నాన్నగారి/ భావాలకి దాసులు/ నేటి నిజం చూడలేని/ కీటక సన్యాసులు' అంటాడు మహాకవి శ్రీశ్రీ. ర్యాగింగ్ సంస్కృతి సరదాకే పరిమితం అయితే... ఫర్వాలేదు. ఎవరి భావాలకో, భావనలకో ప్రేరేపితులై ఉన్మాద చర్యలకు పాల్పడితే... ఆ ర్యాగింగ్‌కు బలైన వ్యక్తులు మానసికంగా దెబ్బతింటారు. గుండె నిబ్బరాన్ని కోల్పోతారు. ప్రాణాలను తీసుకునేవరకు తెచ్చుకుంటారు. తాజాగా జాదవ్‌పూర్ యూనివర్శిటీలో విద్యార్థి ర్యాగింగ్ వల్లే మృతి చెందాడని అతని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు ఈ ఘటన చుట్టూ మతోన్మాదం, సంప్రదాయవాదం ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇది జాదవ్‌పూర్‌కే పరిమితమైన వ్యాధి కాదు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చేసిన ఒక అధ్యయనంలో దేశంలోని కళాశాలల్లో సుమారు 40 శాతం మంది విద్యార్థులు ఏదోక రకమైన ర్యాగింగ్‌కు గురవుతున్నారని వెల్లడైంది. క్యాంపస్ హాస్టళ్లలో ర్యాగింగ్ ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఫిర్యాదు చేసినవారి గోప్యతకు ఎటువంటి చట్టాలు లేవు. ప్రభుత్వాలు వీటిపై కఠినంగా వ్యవహరించాలి.

ర్యాగింగ్ అనేది పాశ్చాత్య సంస్కృతి. దీని ద్వారా కొత్త విద్యార్థులు, పాత విద్యార్థులు ఒకరి గురించి మరొకరు తెలుసుకునే అవకాశం వుంటుంది. అయితే, ఈ సంస్కృతి కాలక్రమేణా వక్రీకరించబడి, హింసాత్మకంగా రూపాంతరం చెందింది. ర్యాగింగ్ వల్ల ఎంతో మంది విద్యార్థులు చనిపోతున్న, మానసికంగా కుంగిపోతున్న ఉదాహరణలు అనేకం. విద్యార్థులు కొత్త ఆలోచనలు, కొత్త పరిచయాలను ఆవాహన చేసుకోవాలన్న ఆనందంతో విద్యాలయాల్లోకి అడుగుపెట్టాలి. కాలేజీ రోజులు, క్యాంపస్‌లో గడిపిన క్షణాలు జీవితంలో మధురమైన జ్ఞాపకాలుగా మిగలాలి. ఆనందభాష్పాలు రావాలి తప్ప... భయంతో ఒళ్లు కంపించకూడదు. 'ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము/ చదువులమ్మ చెట్టు నీడలో/ వీడలేమంటు వీడుకోలంటు వెళ్ళిపోతున్నాము/ చిలిపితనపు చివరి మలుపులో' అని ఓ కవి అన్నట్టుగా ఆనందాలను, పరిచయాలను... అంతకుమించిన విజ్ఞానాన్ని మనసంతా నింపుకొని సమాజంలో అడుగుపెట్టాలి. చదువుకున్న రోజులు జ్ఞాపకమొస్తే-ఆత్మీయ ఆలింగనం భుజం తట్టినట్లుగా వుండాలి.

మంచి మాట

ప్రజలు భూమి లాంటి వాళ్లు.
కమ్యూనిస్టులమైన మనం
విత్తనాల లాంటి వాళ్లం.
మనం ఎక్కడకు వెళ్లినా...
ప్రజలతో ఐక్యమవ్వాలి.
ప్రజల్లో వేరూని, పెరిగి
వారి మధ్యనే వికసించాలి.

- మావో జెడాంగ్,
నాటి చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు

పాలక పార్టీల రాజకీయ క్రీడలకు
లెఫ్ట్‌పై అభాండాలా?

సందర్భం ఏదైనా సారాంశం ఏమైనా తేలిగ్గా దాడికి దొరికేది కమ్యూనిస్టులేనని కొంతమంది ఉద్దేశం. కొన్ని మీడియాల అంచనా. కమ్యూనిస్టుల స్వంత పాత్రనూ ఉద్యమాలనూ తక్కువ చేసి చూపడం, ఎన్నికలలో వారితోనో వీరితోనో కలిపి మాత్రమే చూపడం, అందుకు మళ్లీ వారినే నిందించడం గేలి చేయడం ఈ తరహా విమర్శకులకు వెన్నతో పెట్టిన విద్య. తెలంగాణలో ఇప్పుడు నడుస్తున్నది అలాంటి ప్రహసనమే. ఇందులోనే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలనూ కలగలిపి ఓ రాయి విసిరి కక్ష తీర్చుకునేవారు మరికొందరు. ఈ పరిణామాలపై ఉభయ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకత్వాలూ విడివిడిగానూ ఉమ్మడిగానూ చర్చించి చెప్పవలసింది చెప్పాయి. భవిష్యత్‌లో ఏం చేయాలనేదానిపై ఆయా కమిటీలు సమీక్షిస్తున్నాయి.

ప్రస్తుతం



తెలకపల్లి రవి

తెలంగాణ ముఖ్యమంత్రి, బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ వచ్చే ఎన్నికల కోసం తమ పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటించిన రోజు నుంచి కమ్యూనిస్టు పార్టీలపై అవహేళనలూ అపహాస్యాలూ, ఆరోపణలూ మీడియాలో జోరుగా సాగుతున్నాయి. బిఆర్‌ఎస్‌లో టికెట్ రానివారి నిరసనలు, ధిక్కారాలు, తిరుగుబాట్ల వార్తల కంటే వామపక్షాల భంగపాటు పేరిట కథనాలు, భవిష్యత్ ఎన్నికల అడుగులపై ఉచిత సలహాలు, ఊహాగానాలు ఎక్కువయ్యాయి. షరామామూలుగా కమ్యూనిస్టులెప్పుడూ ఇంతే అనో, అసలీ ఎన్నికల రాజకీయాలే తప్పనో ఈసడింపులు సరేసరి. తప్పెవరిది దెప్పెవరికి అన్నట్టు ఇక్కడ కమ్యూనిస్టులపై విసుర్లు, వికృత వ్యాఖ్యానాలు దేనికో బోధపడదు. ముంజేతి కంకణానికి అద్దం అన్నట్టు అన్నీ కళ్ల ముందు జరిగాయి. అధినేతల విన్యాసాలు అందరూ చూశారు. ఇలా జరగవచ్చునే సందేహాలు ముందే పుష్కలంగా వినిపించాయి. అయినా తీరా జరిగాక ఇందులో ప్రధాన పాత్రధారులనూ సూత్రధారులనూ వారి వారి ఉద్దేశాలనూ అవకాశవాద వ్యూహాలను వదలిపెట్టి, ఒకే విధానంతో ఒకే మాట మాట్లాడుతున్న కమ్యూనిస్టులపై దాడికి దిగడం వింతల్లో వింత. సందర్భం ఏదైనా సారాంశం ఏమైనా తేలిగ్గా దాడికి దొరికేది కమ్యూనిస్టులేనని కొంతమంది ఉద్దేశం. కొన్ని మీడియాల అంచనా. కమ్యూనిస్టుల స్వంత పాత్రనూ ఉద్యమాలనూ తక్కువ చేసి చూపడం, ఎన్నికలలో వారితోనో వీరితోనో కలిపి మాత్రమే చూపడం, అందుకు మళ్లీ వారినే నిందించడం గేలి చేయడం ఈ తరహా విమర్శకులకు వెన్నతో పెట్టిన విద్య. తెలంగాణలో ఇప్పుడు నడుస్తున్నది అలాంటి ప్రహసనమే. ఇందులోనే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలనూ కలగలిపి ఓ రాయి విసిరి కక్ష తీర్చుకునేవారు మరికొందరు. ఈ పరిణామాలపై ఉభయ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకత్వాలూ విడివిడిగానూ ఉమ్మడిగానూ చర్చించి చెప్పవలసింది చెప్పాయి. భవిష్యత్‌లో ఏం చేయాలనేదానిపై ఆయా కమిటీలు సమీక్షిస్తున్నాయి. ఆ నిర్ణయాలు ఎలాగూ వస్తాయి, పాలక పార్టీలలో వలెగాక వామపక్ష పార్టీలలో సమిష్టిగా తీసుకున్న విధాన నిర్ణయమే శిరోధార్యమవుతుంది. కాకపోతే సందట్లో సడేమియా తరహాలో ఈ చాటున వాస్తవాలను వక్రమార్గం పట్టించే వారికి వాస్తవాలతోనే జవాబు చెప్పవలసి వస్తున్నది.

బిజెపిపై పోరాటం, మునుగోడు విజయం

వాస్తవానికి ఈ కథ ఎక్కడ మొదలైంది? కెసిఆర్ హఠాత్తుగా ఒక రోజున బిజెపి మతోన్మాదం, కేంద్ర పెత్తనం, ప్రధాని మోడీ నిరంకుశ పోకడలపై తీవ్ర భాషలో ధ్వజమెత్తారు. వామపక్షాల జాతీయ నాయకులతో చర్చలు జరిపారు. బిఆర్‌ఎస్‌గా జాతీయ రూపం తీసుకున్నారు. మునుగోడు ఉప ఎన్నిక నాటికి బిఆర్‌ఎస్ దాదాపు ఎన్నికల సంఘం గుర్తింపు పొందింది. అయినా మునుగోడు ఎన్నికల్లో టిఆర్‌ఎస్‌గానే పోటీ చేశారు. ఆ ఎన్నికలో వామపక్షాల మద్దతు కోరడం, వారు కీలకంగా సహకరించడం జరిగాయి. నిజానికి అది సిపిఐ గతంలో ప్రాతినిధ్యం వహించిన స్థానమైనా వామపక్షాలు మనస్ఫూర్తిగా సహకరించాయి. అప్పుడే బిజెపి కేంద్రం ఆపరేషన్ ఫాంహౌస్‌కు పాల్పడింది. మరోవైపున ఢిల్లీ లిక్కర్ స్కామ్ పేరిట కెసిఆర్ ప్రభుత్వంపైన, కుటుంబంపైన దారుణమైన దాడి సాగించింది. మునుగోడు విజయం వామపక్షాల మద్దతువల్లనేనని అందరూ అంగీకరించారు, ఈ సందర్భంగా రాష్ట్రంలోనూ దేశంలోనూ కూడా బిజెపి నిరంకుశత్వానికి, కక్ష సాధింపులకూ వ్యతిరేకంగా మిగిలిన ప్రతిపక్షాలతో కలిసి బిఆర్‌ఎస్ గొంతు కలిపింది. ఈడీ దాడులను నిలవరించాలని సుప్రీం కోర్టులో మిగిలిన వారితో పాటు కేసు వేసింది. ప్రతి సందర్భంలోనూ బిజెపికి వ్యతిరేకంగా కలసి పనిచేస్తామని సంకేతాలిస్తూ వచ్చారు. వామపక్షాలు సహజంగానే అందుకు సానుకూలంగానే స్పందించాయి. వీలైనన్ని లౌకిక పార్టీలను బిజెపి మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా సమీకరించాలని కోరుకునే వామపక్షాల వైఖరి కారణంగానే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వంటి వారు హైదరాబాద్ వచ్చినప్పుడు కెసిఆర్‌ను కలిసి మాట్లాడారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల ప్రధాన కార్యదర్శులు కూడా కలిశారు. ఈ అన్ని సమయాల్లోనూ కూడా మీడియా ఎన్నికల పొత్తుల గురించి అడగడం, బిజెపికి వ్యతిరేకంగా లౌకిక పార్టీలు ఒక తాటి మీదకు రావడం అవసరమని వారు చెప్పడం జరుగు తూ వచ్చింది. తెలంగాణ ఖచ్చితంగా ఏం జరుగుతుందనేది వారెప్పుడూ చెప్పింది లేదు.

నిజంగా జరిగిందేమిటి? ఎవరి విధానం మారింది?

గవర్నర్ తమిళసైతో ప్రభుత్వం పట్ల ప్రతికూల వైఖరి తీసుకోవడం, బిల్లులను నిర్ణయాలను నిలిపివేయడం, ప్రధాని మోడీ హోం మంత్రి అమిత్ షా వంటి వారు అప్పటి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ వంటి వారు కెసిఆర్‌పై తీవ్రంగా దాడి చేయడం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి. పార్లమెంటు ఓటింగులోనూ బిఆర్‌ఎస్ ప్రతిపక్షాలతో బిజెపి వ్యతిరేక వైఖరినే తీసుకుంది. ఇన్ని కారణాల వల్ల నిర్దిష్టంగా ప్రతిపాదనలు, స్పష్టమైన చర్చలు జరగక పోయినా బిఆర్‌ఎస్, వామపక్షాల సర్దుబాట్లు వుంటాయనే భావన బలపడింది. సరైన సమయంలో కెసిఆర్ నిర్ణయం తీసుకుంటారని కెటిఆర్ వంటి వారు చెబుతూ వచ్చారు. మరోవైపున కమ్యూనిస్టులకు ఒక అసెంబ్లీ, ఒక కౌన్సిల్ స్థానమివ్వాలని కెసిఆర్ భావిస్తున్నట్టు మీడియా కథనాలు ఇచ్చింది. మధ్యలో బిఆర్‌ఎస్ కీలక నేతలు కొందరు కెసిఆర్ దూతలుగా లేక పార్టీ తరపు నాయకులుగా పేర్లతో సహ ఇదే ప్రతిపాదన తెచ్చినపుడు కూడా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అనంగీకారం తెలిపాయి. కెసిఆర్‌తో ముఖాముఖి మాట్లాడాలని ప్రతిపాదించాయి. వారికి చెప్పడమే గాక ఆయనను కలుసుకోవాలనే సూచన బహిరంగంగానే చేశాయి. కెసిఆర్ మాటల్లో బిజెపిపై విమర్శల తీవ్రత తగ్గి కాంగ్రెస్‌పై దాడి పెరుగుతున్నదనే అంశం ఈలోగా చర్చనీయమైంది. కవితపై కేసు ద్వారా మోడీ ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్నట్టు వార్తలు వస్తున్నా వామపక్షాలు తమ విధానం యథాతథంగా కొనసాగించాయి. ప్రాంతీయ పాలక పార్టీలు తమ రాజకీయ అవసరాల కోసం బిజెపితో చేతులు కలపడం వల్లనే అది బలపడిందనీ బిజెపి వ్యతిరేక రాజకీయ కూటమి నిర్దిష్ట రూపం కూడా ఆ క్రమంలో ఎన్నికల తర్వాత గాని స్పష్టం కాదని సిపిఎం చాలాసార్లు చెప్పింది. నిజానికి సీతారాం ఏచూరి దేశంలో ఎన్నికల ఫలితాల తర్వాత (పోస్ట్ పోల్) మాత్రమే కూటములు సాధ్యమని చాలాసార్లు చెప్పారు. బిఆర్‌ఎస్ కాంగ్రెస్, బిజెపిల స్థానే ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయడం గురించి మాట్లాడినపుడు కూడా అందులో సవాళ్లను వామపక్షాలు ఎన్నడూ విస్మరించింది లేదు. బిజెపి వ్యతిరేక లౌకిక పక్షాల ఐక్యత, అందులో కాంగ్రెస్ కూడా వుండాల్సిన అవసరం గురించి వైఖరి మార్చుకున్నదీ లేదు.

నిరాధార ఆరోపణలెందుకు?

కెసిఆర్, నితీశ్‌కుమార్, అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ వంటి వారు తామే ప్రధాని కావాలని కోరుకుంటున్నారని అనేక కథనాలు వచ్చాయి. వామపక్షాలు తమ విధానాన్ని బిఆర్‌ఎస్ నాయకత్వానికి కూడా స్పష్టంగా చెప్పాయి. కెసిఆర్ తప్ప మిగిలిన వారు నెమ్మదిగా కలసి రావడంతో ఈ క్రమంలో 'ఇండియా' కూటమి ఏర్పడింది. ఇందులో ఏదీ కొత్త విషయం గానీ ఏకపక్షంగా లోలోపల జరిగింది కానే కాదు. "తెలుగు రాష్ట్రాలలో కమ్యూనిస్టుల ధోరణి వారి జాతీయ ప్రాధాన్యాలకు భిన్నంగా కనిపిస్తున్నది" అని ఒక తెలుగు పత్రిక సంపాదకుడు రాయడం నిరాధార ఆరోపణ. ఆ విధానాన్ని నిలబెట్టడం కోసమే వారు ఇంత ఓపిగ్గా క్లిష్ట పరిస్థితుల మధ్య పోరాడవలసి వచ్చింది. కమ్యూనిస్టులతో అవగాహన అంటూ ప్రతినిధులను పంపించి, తామే ఏకపక్షంగా ముగించి తమ అభ్యర్థుల జాబితా ప్రకటించిన బిఆర్‌ఎస్ నేతలు లేదా వారి మీడియా ఇప్పుడు ఇండియా కూటమిలో వామపక్షాల చేరిక వల్ల ఇలా జరిగిందని ఆరోపించడం హాస్యాస్పదం. సూటిగా చెప్పలేని ఇరకాటం, కేంద్రం ఒత్తిడి వంటి రాజకీయ కారణాలు వుండొచ్చునని చాలామంది భావించడానికి కారణమదే. బిజెపిపై వున్న పెద్ద ఫిర్యాదే అది.

సముచిత విధానంతో ముందుకు

ఏ ఒక్కరోజు వామపక్షాలు తమ జాతీయ విధానాన్ని దాచిపెట్టుకోవు. బిజెపికి వ్యతిరేకంగా మరిన్ని లౌకిక పార్టీలను కలుపుకుని పోరాడాలనేది వామపక్షాల నికరమైన వైఖరి. ఆ మాటకొస్తే ఎ.పి లో వైసిపి, టిడిపి, జనసేన బిజెపికి అనుకూలంగా లోబడి వుండటంపై సిపిఎం ఎప్పుడూ విమర్శ ఆపింది లేదు. "ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీ తన దుష్పరిపాలనతో ప్రజాందోళనలకూ అవకాశం కల్పిస్తున్నది. అయినా వారి తీరు అక్కడ నిస్పృహనే కలిగిస్తున్నది" అని పై సంపాదకుడు రాస్తున్నారు. నిజంగా ఆ మూడు ప్రాంతీయ పార్టీలు అసహన రాజకీయాలతో పరస్పర దూషణలలో మునిగి తేలుతూ నిజమైన సమస్యలను విస్మరిస్తుంటే వాటిపై పోరాడుతున్నది ప్రజల ఎజెండాను ముందుకు తెస్తున్నది వామపక్షాలు ప్రజా సంఘాలు మాత్రమే. మరి ఈయన చెబుతున్న నిస్పృహకు కారణమేమిటో అర్థం కాదు. బహుశా బిజెపి అండ కోసం నిరీక్షిస్తున్న పార్టీలతో కలసి పోతామని ప్రకటించాలని కోరుతున్నారేమో. ఎ.పి సిపిఐ విషయమై ఏవో ఊహాగానాలు కొందరు చేస్తే సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు తాము అలా భావించడం లేదని సమాధానమిచ్చారు. బిజెపితో కలసి పని చేసే పార్టీలతో వామపక్షాలు కలసే ప్రసక్తి వుండదని కూడా అన్నారు. ఈ జాతీయ విధానానికి ఏ రాష్ట్రం మినహాయింపు కాదు, ఇంత స్పష్టమైన విధానం, పారదర్శక వైఖరి వుండకూడదనన్నట్టు కొందరు మాట్లాడడం మరీ విడ్డూరం. దాగుడు మూతలు ఆడాల్సిన అవసరం వామపక్షాలకేముంది? వారేదో బిఆర్‌ఎస్ గురించి భ్రమపడిందీ ఆశపడి భంగపాటుకు గురైంది అంతకన్నా లేదు. కరివేపాకులా తీసేశారనీ, పాలక పార్టీల ముందు మోసపోయారని కొందరు సానుభూతి వొలకబోయడం కూడా వృథా ప్రయాసే. ఇన్ని దశాబ్దాలలోనూ పాలక పార్టీల తీరు తెన్నులు, తమ స్వంత వైఖరిని ఉద్యమాలనూ కాపాడుకోవలసిన అవసరం కమ్యూనిస్టులకు తెలియవనుకోవడం పొరబాటు. ఏదోలా పొత్తు పెట్టుకోవడమే పరమార్థమైతే ఇంత చర్చ వుండేదే కాదు. అలాగే ఇప్పుడు ఏం జరగాలనేది కూడా రాజకీయ పరిణామాలను అవకాశాలను విధానపరంగా నిర్ణయించుకుంటాయి. ఈ క్రమంలో ఎవరు నేర్చుకోవలసింది వారే నేర్చుకోకతప్పదు. ప్రమాదకరమైన ప్రతీఘాత శక్తులతో పోరాడవలసిన కర్తవ్యం, మతోన్మాదాన్ని నిరోధించాల్సిన సవాలు తీవ్రత తక్కువ చేస్తూ ప్రజాస్వామిక శక్తులను అవహేళన చేయడం తగని పని. ★



ఏటేటా విద్యుత్ చార్జీల పెంపుదల, ఆ పెంపుదల భారాలకు మించి ట్రూఅప్ భారాల పెరుగుదల, ఇతర రూపాలలో అదనపు భారాల విధింపు సంస్కరణల కింద ప్రామాణిక ప్రక్రియగా కొనసాగుతున్నాయి. సంస్కరణల పేరుతో కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న, రాష్ట్రాలపై రుద్దుతున్న కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలు దీనిని తీవ్రతరం చేస్తున్నాయి. కేంద్రం ఆదేశాలకు తలొగ్గుతూ, ఆ విధానాలను అనుసరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు అగ్నికి ఆజ్యం పోస్తున్నాయి. చట్టరీత్యా కేంద్ర, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్లకు ఉన్నపాటి అధికారాలు, బాధ్యతలను కూడా వమ్ము చేస్తూ, మోడీ ప్రభుత్వం జారీ చేస్తున్న ఆదేశాలు ఈ విధానాల అమలుకు మార్గాన్ని సుగమం చేసే ఉపకరణాలుగా కమిషన్లను మారుస్తున్నాయి. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో 2000 సంవత్సరంలో విద్యుత్ భారాలకు, ప్రజావ్యతిరేక, ప్రైవేటీకరణ సంస్కరణలకు, విధానాలకు వ్యతిరేకంగా వంద

పెరిగిపోతున్న విద్యుత్ భారాలు

విశ్లేషణ

ఎం. వేణుగోపాలరావు

రోజుల పాటు జరిగిన చరిత్రాత్మక ప్రజాపోరాటం పూర్వరంగంలో నెలకొన్న పరిస్థితికన్నా మరింత తీవ్రమైన పరిస్థితులు నేడు విద్యుత్ రంగంలో నెలకొంటున్నాయి. 2000 సంవత్సరంలో 100 రోజుల పాటు జరిగిన విద్యుత్ పోరాటంలో 25 వేల మందికి పైగా జైళ్ళ పాలయ్యారు. ఆ ఏడాది ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన పోలీసు కాల్పులలో ముగ్గురు యువకులు చనిపోగా, అనేక మంది గాయపడ్డారు. ఎంత మొండి బండ ప్రభుత్వాలైనా సంఘటిత ప్రజా బలం ముందు తలొగ్గక తప్పదని...ఆ విద్యుత్ పోరాటం, ఢిల్లీలో దాదాపు ఏడాది పాటు జరిగిన రైతాంగ పోరాటం రుజువు చేశాయి.

2022-23 ఎఫ్‌పిపిసిఎ క్లెయిమ్‌లు రూ.7200 కోట్లు

త్రైమాసిక ప్రాతిపదికన ఇంధన, విద్యుత్ కొనుగోలు వ్యయం సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ) కింద 2021-22 సంవత్సరానికి రూ.3082.99 కోట్ల మొత్తాన్ని వినియోగదారుల నుండి వసూలు చేసుకునేందుకు అనుమతిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఎపిఇఆర్‌సి) గత మార్చి మొదటి తేదీన ఇచ్చిన ఉత్తర్వు ప్రకారం డిస్కామ్‌లు వినియోగదారుల నుండి ఆ మొత్తాన్ని గత ఏప్రిల్ నుండి వసూలు చేస్తున్నాయి. ఆర్థిక సంవత్సరం ముగిశాక, డిస్కామ్‌లు ఎఫ్‌పిపిసిఎ కింద క్లెయిమ్‌లను తదుపరి ఆర్థిక సంవత్సరం జూన్ మాసాంతానికి కమిషన్‌కు సమర్పించాలి. వాటిపై కమిషన్ విచారణ జరిపి నిర్ణయిస్తుంది. 2022-23 సంవత్సరానికి డిస్కామ్‌లు రూ.7200 కోట్ల మేరకు ఎఫ్‌పిపిసిఎ కింద ట్రూఅప్ కోరుతూ కమిషన్‌కు పిటిషన్లు సమర్పించాయి. కమిషన్ నిబంధనల ప్రకారమే వాటిపై బహిరంగ విచారణ జరిపి సెప్టెంబరు మాసాంతానికి గాని, అంతకు ముందుగా గాని కమిషన్ ఉత్తర్వు జారీ చేయాల్సి ఉంది. ఈ క్లెయిమ్‌లలో కమిషన్ అనుమతించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరించకపోతే, ఆ మొత్తం భారం వినియోగదారులపై పడుతుంది.

ఎఫ్‌పిపిసిఎ కింద ఏటా తన అనుమతి లేకుండా నెలకు యూనిట్‌కు 40 పైసల చొప్పున వినియోగదారుల నుండి వసూలు చేసుకునేందుకు విద్యుత్ పంపిణీ కంపెనీలకు ఎపిఇఆర్‌సి అనుమతిస్తూ గత మార్చి 29న జారీ చేసిన ఎఫ్‌పిపిసిఎ రెగ్యులేషన్ 2023-24 నుండి అమలులోకి వచ్చింది. ఆ విధంగా ఏటా వేలాది కోట్ల రూపాయల మొత్తాన్ని కమిషన్ ముందస్తు అనుమతి లేకుండా డిస్కామ్‌లు వినియోగదారుల నుండి వసూలు చేసుకునేందుకు మార్గం సుగమం అయింది. 2023-24 సంవత్సరానికి డిస్కామ్‌లు 67890 మి.యూ. మేరకు విద్యుత్ విక్రయాలు చేసేందుకు కమిషన్ చార్జీల ఉత్తర్వులో ఆమోదం తెలిపింది. అంటే, నెలకు యూనిట్‌కు 40 పైసల చొప్పున డిస్కామ్‌లు కమిషన్ ముందస్తు అనుమతి లేకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2715.60 కోట్ల మేరకు వినియోగదారుల నుండి ఎఫ్‌పిపిసిఎ కింద వసూలు చేసుకోవచ్చు. కమిషన్ బహిరంగ విచారణ జరిపి, నిర్ణయించిన చార్జీలను డిస్కామ్‌లు వసూలు చేసుకొంటుండగా, ఎఫ్‌పిపిసిఎ కింద డిస్కామ్‌లు చార్జీల పెంపుదల భారం కన్నా కొన్ని రెట్లు అధిక మొత్తాలను వినియోగదారుల నుండి ఏడాది పాటు వసూలు చేసుకున్న తరువాత కమిషన్ విచారణ జరిపి ఉత్తర్వు ఇవ్వటం నియంత్రణ ప్రక్రియను తలకిందులు చేయటమే. ఈ అడ్డదిడ్డం ఏర్పాటు కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తున్న ఆదేశాలకు అనుగుణంగా జరిగినదే. ఈ ఉత్తర్వు కింద డిస్కామ్‌లు నెలనెలా వసూలు చేస్తున్న ఎఫ్‌పిపిసిఎ మొత్తానికి సంబంధించిన వివరాలపై కమిషన్‌కు నెలవారి నివేదికలను సమర్పించాలి. వాటి వెబ్‌సైట్లలో ఆ వివరాలను చూపాలి.

లోడ్ ఫోర్‌కాస్ట్, రాష్ట్ర విద్యుత్ ప్రణాళిక

అయిదవ నియంత్రణ కాలానికి (2024-25 నుండి 2028-29 వరకు) విద్యుత్ అవసరం అంచనాలు, విద్యుత్ కొనుగోలు, వనరులు, పెట్టుబడుల ప్రణాళికలు, రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై, ఆరవ నియంత్రణ కాలానికి (2029-30 నుండి 2033-34 వరకు) సూచనప్రాయంగా ఈ ప్రణాళికలను ఎ.పి ట్రాన్స్‌కో, డిస్కామ్‌లు కమిషన్‌కు సమర్పించాయి. సాధ్యమైనంత తక్కువ వ్యయంతో వినియోగదారులకు అవసరమైన విద్యుత్‌ని నిలకడగా సరఫరా చేయటం, హెచ్చుతగ్గులతో రోజువారీ, సీజన్ వారీగా మారుతుండే డిమాండుకు అనుగుణంగా వివిధ రకాల విద్యుత్ మిశ్రమ సాంకేతికంగా సాధ్యమైనంత సమతూకంలో ఉండేటట్లు, మిగులు విద్యుత్ సాంకేతికంగా నివారించలేని మేరకు పరిమితమయ్యేటట్లు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పిపిఎ) చేసుకొనటం, విద్యుత్ ప్రమాదాల నివారణకు, భద్రతతో సహా ప్రసార, పంపిణీ వ్యవస్థల నిమిత్తం వివేకవంతమైన వ్యయంతో సంబంధిత పనులను సకాలంలో పూర్తిచేయటం ఈ ప్రణాళికల లక్ష్యం. ఉత్పత్తి నుంచి, వినియోగదారులకు సరఫరా చేసేవరకు అయ్యే మొత్తం వ్యయంలో దాదాపు 80 శాతం దాకా విద్యుత్ కొనుగోలు నిమిత్తమే అవుతున్నది. అందువల్ల, విద్యుత్ అవసరం అంచనాలు, పిపిఎలను చేసుకోవటం ఆ లక్ష్యాలకు అనుగుణంగా లేకపోవటం విద్యుత్ భారాల పెరుగుదలకు, ట్రూ అప్ భారాలకు కొన్ని ప్రధాన కారణాలు అవుతున్నాయి.

విద్యుత్ స్థాపక సామర్థ్యం 2024-25లో 19660.92 మెగావాట్ల నుండి 2028-29లో 30529.78 మెగావాట్లకు పెరుగుతుందని డిస్కామ్‌లు తాజా అంచనాలలో చూపాయి. అయినా కూడా వచ్చే అయిదేళ్ళలో విద్యుత్ కొరత, సాయంత్రం పీక్ సమయాలలో (సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటల వరకు) ఉంటుందని అంచనాలు చూపాయి. పగటిపూట (ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు) అయిదవ నియంత్రణా కాలం మొదటి, చివరి సంవత్సరాలలో వరుసగా 324 మె.వా., 428 మె.వా. కొరత ఉంటుందని, మిగిలిన మూడు సంవత్సరాలలో 449 మె.వా. నుండి 1479 మె.వా. వరకు మిగులు ఉంటుందని అంచనాలు చూపాయి. అయిదవ నియంత్రణా కాలంలో అమలవుతాయని తాము పరిగణనలోకి తీసుకున్న ప్రాజెక్టులు మినహా, "వివిధ సంస్థలు" కొత్తగా ప్రాజెక్టులు నెలకొల్పే అవకాశం కన్పించటం లేదని డిస్కామ్‌లు పేర్కొన్నాయి. అదే సమయంలో, తక్కువ ఖర్చుతో "కొత్త ప్లాంట్ల" నుండి తాము విద్యుత్ కొనుగోలు చేయగలటంపై కొంత స్పష్టత" రాగానే అందుకు అనుమతి కోసం కమిషన్ దృష్టికి తెస్తామని డిస్కామ్‌లు పేర్కొన్నాయి. భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు పునరుత్పత్తి అయ్యే (ఆర్.ఇ) మిశ్రమ విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్ ప్రాజెక్టుల వంటి అవకాశాలను పరిశీలిస్తున్నట్లు, అధ్యయనం చేస్తున్నట్లు డిస్కామ్‌లు వివరించాయి. రాష్ట్రంలో ఆశ్రిత పెట్టుబడిదారులకు ఇలాంటి ప్రాజెక్టులను నెలకొల్పేందుకు వీలు కల్పించి, అనుమతులను ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చింది. వాటి నుండి ఏ పద్ధతిలో, ఎంత వ్యయంతో, ఏ సమయాలలో విద్యుత్ సరఫరాకు, కొనుగోలుకు అవకాశాలుంటాయనే దానిపై రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు ఇంకా స్పష్టత లేదు. డిస్కామ్‌లకు వచ్చే స్పష్టతతో, పర్యవసానాలతో నిమిత్తం లేకుండా, ప్రభుత్వ ఆదేశాల మేరకు అవి ఇలాంటి ఆశ్రిత పెట్టుబడిదారుల ప్రాజెక్టుల నుండి విద్యుత్ కొనుగోలుకు దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకుంటాయని అనుభవం నిర్ధారిస్తున్నది.

అంటే, నెలకు యూనిట్‌కు 40 పైసల చొప్పున డిస్కామ్‌లు కమిషన్ ముందస్తు అనుమతి లేకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2715.60 కోట్ల మేరకు వినియోగదారుల నుండి ఎఫ్‌పిపిసిఎ కింద వసూలు చేసుకోవచ్చు. కమిషన్ బహిరంగ విచారణ జరిపి, నిర్ణయించిన చార్జీలను డిస్కామ్‌లు వసూలు చేసుకొంటుండగా, ఎఫ్‌పిపిసిఎ కింద డిస్కామ్‌లు చార్జీల పెంపుదల భారం కన్నా కొన్ని రెట్లు అధిక మొత్తాలను వినియోగదారుల నుండి ఏడాది పాటు వసూలు చేసుకున్న తరువాత కమిషన్ విచారణ జరిపి ఉత్తర్వు ఇవ్వటం నియంత్రణ ప్రక్రియను తలకిందులు చేయటమే.

అవసరాలతో నిమిత్తం లేకుండా ఆర్.ఇ విద్యుత్తును మితిమీరి కొనుగోలు చేసేందుకు చేసుకున్న పిపిఎల వల్ల తలెత్తిన, తలెత్తనున్న సాంకేతిక, ఆర్థికపరమైన సమస్యలను, తమకు అదనపు వ్యయం భారం అయ్యే అంశాలను డిస్కామ్‌లు పై ప్రణాళికలపై మేము లేవనెత్తిన అంశాలకు ఇచ్చిన సమాధానాలలో పునరుద్ఘాటించాయి. అయినా కూడా, కేంద్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం అయిదవ నియంత్రణా కాలంలో కూడా భారీగా ఆర్.ఇ విద్యుత్ కొనుగోలు చేస్తామని డిస్కామ్‌లు ప్రతిపాదించాయి. మొత్తం విద్యుత్ వినియోగంలో కొనితీరాల్సిన పునరుత్పత్తి అయ్యే విద్యుత్ వచ్చే అయిదేళ్లలో ఏటా 27.41 శాతం నుండి అత్యధికంగా 38.16 శాతం మేరకు చేరుతుందని భావిస్తున్నట్లు డిస్కామ్‌లు పేర్కొన్నాయి. దీని వల్ల తలెత్తే సమస్యలు, నష్టాలు తీవ్రమైతే ఏమి చేయాలనే దానిపై, డిమాండును తీర్చేందుకు అవసరమైన విద్యుత్ మిశ్రమం ఎలా సాధ్యమవుతుందనే దానిపై డిస్కామ్‌లు స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. ఆ విద్యుత్ కొనుగోలు అంత విపరీతంగా పెరిగితే, అవి పునరుద్ఘాటించిన సమస్యలు, నష్టాలు, భారాలు కూడా పెరుగుతాయి.

అవసరమైన సమాచారం ఇవ్వని డిస్కామ్‌లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో ముగుస్తున్న నాల్గవ నియంత్రణా కాలానికి కమిషన్ ఆమోదించిన పై ప్రణాళికల అమలు తీరుతెన్నులపై డిస్కామ్‌లు సమగ్రంగా విశ్లేషణ చేసి, ఆ అనుభవాలను, అవసరమైన ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి నియంత్రణా కాలానికి వాస్తవిక ప్రతిపాదనలు చేయాల్సిన అవసరాన్ని కమిషన్‌కు సమర్పించిన అభ్యంతరాలు, సూచనలలో వివరించాము. కమిషన్ ఆదేశం మేరకు ఆ వివరాలను కమిషన్‌కు సమర్పించినట్లు డిస్కామ్‌లు సమాధానమిచ్చాయి. ఆ వివరాలను అవి అభ్యంతరదారులకు పంపలేదు. కమిషన్, డిస్కామ్‌ల వెబ్‌సైట్లలో కూడా వాటిని చూపలేదు. భారీగా అక్రమాలు జరిగాయని తీవ్ర విమర్శలు, ఆరోపణలు వచ్చిన ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్ల వ్యవహారానికి సంబంధించిన వివరాలను, ముఖ్యంగా ఒక్కో మీటరును ఎంత రేటుకు కొనుగోలు చేస్తున్నది, వాటి నిర్వహణకు ఏడాదికి ఎంత చెల్లించనున్నదీ వెల్లడించకుండా డిస్కామ్‌లు దాటవేశాయి. ఈ నెల 19న కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో అభ్యంతరదారులు గట్టిగా నిలదీశాక, కమిషన్ ప్రశ్నించాక ఆ వివరాలను అభ్యంతరదారులకు అందజేసేందుకు డిస్కామ్‌లు, ట్రాన్స్‌కో అంగీకరించాయి. వారం రోజులలో ఆ సమాచారాన్ని అందించాలని, ఆ తరువాత రెండు వారాలలో అభ్యంతరదారులు తదుపరి నివేదనలను పంపవచ్చునని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి ప్రకటించారు.

విద్యుత్‌కు కొరత ఏర్పడుతుందని ప్రతిపాదించటం ప్రణాళికా విధానం ఎలా అవుతుందని అభ్యంతరదారులు విచారణలో విమర్శించారు. అవసరమైన విద్యుత్ సేకరణకు ముందుగానే ఎందుకు ప్రణాళికను రూపొందించలేదని కమిషన్ ఛైర్మన్ డిస్కామ్‌లను ప్రశ్నించారు. కొరత ఉండే విధంగా ఈ ప్రణాళికలను కమిషన్ ఖరారు చేయజాలదని ఆయన స్పష్టం చేశారు. మూడు మాసాలలో ప్రణాళిక ఖరారుకు అవసరమైన సమాచారం సమర్పిస్తామని డిస్కామ్‌ల ప్రతినిధి కమిషన్‌కు నివేదించారు. డిస్కామ్‌లు అందజేసే అదనపు సమాచారంపై కూడా బహిరంగ విచారణ జరపాల్సిన అవసరం ఉంది. భారీ విద్యుత్ భారాలు పొంచి వున్నాయి. వినియోగదారులారా బహుపరాక్!

/ వ్యాసకర్త విద్యుత్ రంగ నిపుణులు /

ఉప్పుడు బియ్యంపై 20 శాతం ఎగుమతి సుంకం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఉప్పుడు బియ్యం ఎగుమతులపై 20 శాతం సుంకం విధించింది. ఈ ఎగుమతి సుంకం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటించింది. దేశంలో ఉప్పుడు బియ్యం ధరలను అదుపులో ఉంచేందుకే వాటి ఎగుమతులపై ఎక్స్‌పోర్ట్ డ్యూటీ విధించామని సంబంధిత నోటిఫికేషన్‌లో సర్కారు పేర్కొంది. కాగా, దేశంలో లభ్యత పెంచేందుకు గతేడాది బ్రోకెన్ రైస్ (నూకలు) ఎగుమతులపై కేంద్రం నిషేధం విధించింది. దేశంలో ఎక్కువగా వినియోగమయ్యే నాన్ బాస్మతి తెల్లబియ్యం ధరలు పెరిగిపోవడంతో గత నెల వాటి ఎగుమతులను కూడా ప్రభుత్వం నిషేధించింది. ఉల్లిగడ్డల ధరల నియంత్రణ కోసం గతవారం ఉల్లి ఎగుమతులపై 40 శాతం ఎగుమతి సుంకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది.

లబ్దిదారులకు చెక్‌ను అందజేస్తున్న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

55,781 మందికి ఓనమ్ కానుక

- పండుగ వేళ ఎస్సీ కుటుంబాలకు ఆర్థిక చేయూత

తిరువనంతపురం : కేరళ ప్రజానీకం అత్యంత ప్రతిష్టగా జరుపుకునే ఓనమ్ పండుగ సందర్భంగా వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం షెడ్యూల్ తరగతుల (ఎస్సీ) కుటుంబాలకు ఆర్థిక చేయూతనందించింది. ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతిని అందజేసింది. రాష్ట్రవ్యాప్తంగా 60 సంవత్సరాలు పైబడిన 55,781 మంది

ఎస్సీ లబ్దిదారులకు ఈ కానుకను అందజేశారు. ముఖ్యమంత్రి చాంబర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎంపిక చేసిన కొందరు లబ్దిదారులకు ముఖ్యమంత్రి విజయన్ రూ.వెయ్యి చొప్పున చెక్‌లు అందజేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమం, దేవాదాయ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖల మంత్రి కె రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో అమానుషం !

- ముస్లిం విద్యార్థిపై విషం గక్కిన టీచర్ • సహచర విద్యార్థులతో చెంపదెబ్బలు • సర్వత్రా ఆగ్రహం

ముజఫర్‌నగర్ : ఉత్తరప్రదేశ్‌లో మైనారిటీల రక్షణ, గౌరవం గాలిలో దీపంలా మారుతున్నది. యోగి సర్కారు తీరుతో రాష్ట్రంలో ద్వేషపూరిత సంస్కృతి తీవ్రమవుతున్నది. మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలపై దాడులు ఆందోళనను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలు విద్యాసంస్థలకూ చేరాయి. విద్యా బుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే.. ఆ వర్గం విద్యార్థులను తోటి విద్యార్థులతో కొట్టిస్తున్నారు. ముస్లిం బాలుడిని చెప్పుతో కొట్టాలంటూ ఒక టీచర్ విద్యార్థులను ప్రోత్సహించిన ఘటన ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమవుతున్నది. ఈ ఘటనపై ప్రతిపక్ష పార్టీలు, న్యాయవాద సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనను 'ద్వేషపూరిత సంస్కృతి'గా వారు అభివర్ణించారు. చిన్నారులను విద్వేషానికి బలి చేస్తున్న ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన ఒక వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముస్లింల పట్ల హేయ భావాన్ని చిన్న వయస్సు నుండే పిల్లలకు నూరిపోయడం కూడా ఈ వీడియోలో చూడవచ్చు. ఎక్కాలు సరిగా చెప్పలేదన్న కారణంతో 2వ తరగతి చదువుతున్న ముస్లిం విద్యార్థిని, టీచర్ పక్కనున్న హిందూ విద్యార్థులతో కొట్టించింది. ఒక విద్యార్థి కొట్టగానే అవతల విద్యార్థి ఏడుస్తున్నాడు, దీంతో 'ఏం చేస్తున్నారు మీరు? ఎందుకు అతడిని గట్టిగా కొట్టడం లేదు? అని టీచర్ గద్దించడం ఆ వీడియోలో కనిపిస్తోంది. ఆ ముస్లిం విద్యార్థిని మరింత గట్టిగా కొట్టేలా ఇతర విద్యార్థులను రెచ్చగొడుతోంది. దీంతో మరో విద్యార్థి అక్కడకు వచ్చి ముస్లిం విద్యార్థిని గట్టిగా కొట్టాడు, ఆ బాలుడి నడుంపై కూడా కొట్టాలంటూ టీచర్ చెప్పడం వినిపించింది. ఆ టీచర్ ఒక వ్యక్తితో మాట్లాడుతూ, తానేం చేస్తోందో చెబుతున్నట్లు ఆ వీడియోలో వుంది. ఇదంతా ఎలా, ఎవరు వీడియో తీశారో తెలియదు కానీ వీడియోలో కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు వినిపించినట్లు పోలీసులు తెలిపారు. 'ఈ వీడియోలో కొన్ని అభ్యంతరకరమైన మాటలు కూడా వినబడ్డాయి. మేం స్కూలు ప్రిన్సిపల్‌తో మాట్లాడాం. ముస్లిం విద్యార్థులు సరిగా చదవడం లేదని, వారి ఇళ్లల్లో తల్లులు పిల్లల చదువులు

టీచర్ త్రిప్తా త్యాగి

పట్టించుకోవడం లేదని ఒక మహిళా ఉపాధ్యాయురాలు అంది. వీడియో తీసిన వ్యక్తి దీన్ని ధృవీకరించాడు." అని ముజఫర్‌నగర్ పోలీసులు ఒక వీడియోలో తెలిపారు. ఈ ఘటనపై తాను పోలీసు ఫిర్యాదు ఇవ్వాలనుకోవడం లేదని బాధిత విద్యార్థి తండ్రి తెలిపారు. తాము మధ్యతరగతి వర్గానికి చెందినవారమని, పోలీసు ఫిర్యాదు చేయకుండా పిల్లాడిని ఇక్కడ నుండి తీసేసి, వేరే స్కూల్లో చేర్పిస్తామని తెలిపారు. ముజఫర్‌నగర్‌లోని ఖుబ్బాపూర్ గ్రామంలో నేహా పబ్లిక్ స్కూల్లో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. టీచర్‌ను త్రిప్తా త్యాగిగా గుర్తించారు.

దీనిపై బాలల హక్కుల సంస్థ (ఎన్‌సిపిసిఆర్) తీవ్రంగా స్పందించింది. పిల్లల గుర్తింపును కాపాడేందుకు ఆ వీడియోను షేర్ చేయవద్దని ఎన్‌సిపిసిఆర్ చీఫ్ ప్రియాంక కనూంగా కోరారు. విషయాన్ని పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.

అమానుషం : సీతారాం ఏచూరి

ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సుహృద్భావం పునాదులు ధ్వంసమవుతున్నాయి, అక్కడ గ్రీస్‌లో, భారతదేశంలో ప్రజాస్వామ్యంపై ప్రధాని మోడీ ఉపన్యాసాలు ఇస్తుంటే ఇక్కడ దేశంలో అందుకు విరుద్ధంగా జరుగుతోందని, అమానవీయ చర్యలు చోటు చేసుకుంటున్నాయని సిపిఎం నేత సీతారాం ఏచూరి విమర్శించారు. మోడీ ప్రభుత్వం గద్దె దిగాలని ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

ఈ దారుణాన్ని మోడీ ఖండిస్తారా? : కపిల్ సిబల్

రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ మాట్లాడుతూ.. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ మాట్లాడతారా? లేక ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగంగా ఖండిస్తారా? అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా కిరోసిన్‌ను చల్లి బీజేపీ మంట రాజేస్తున్నదని కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. "అమాయక పిల్లల మనస్సులలో వివక్ష అనే విషాన్ని నాటడం, పాఠశాల వంటి పవిత్ర స్థలాన్ని విద్వేషాల మార్కెట్‌గా మార్చే ఒక ఉపాధ్యాయుడు దేశం కోసం ఏమీ చేయలేడు" అని ఆయన అన్నారు. ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్ కూడా ఈ సంఘటనను "ప్రబలమైన హిందూ రాడికలైజేషన్ ఫలితం"గా అభివర్ణించింది. గత తొమ్మిదేండ్ల మోడీ ప్రభుత్వ హయాంలో ఈ ఘటన చోటుచేసుకుందని ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు.

విద్వేషం సాధారణమవుతోంది : ఎఐఎంఐఎం చీఫ్

ఈ ఘటనపై ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. 'జరిగినదానికి యోగి ఆదిత్యనాథ్ కారకులు. బహుశా ఆ టీచర్‌ని లక్నోకి పిలిచి సన్మానిస్తారేమో, ఎంతమంది ముస్లిం పిల్లలు ఇలాంటి అమానుషాలను మౌనంగా భరిస్తున్నారో లెక్కలేదు. పాఠశాలల్లో ముస్లిం పిల్లలను జిహాదీ లేదా పాకిస్తానీ అని పిలవడం సర్వసాధారణమై పోయింది' అని ఒవైసి పేర్కొన్నారు.

శశిథరూర్ దిగ్భ్రాంతి

నమ్మశక్యంగాకుండా వుంది. మన దేశంలో ఇది జరిగిందంటే నమ్మలేకపోతున్నాను, సిగ్గుతో మనందరం తలవంచుకోవాలి, మన రాజ్యాంగ హక్కులు, స్వేచ్ఛలు ఇలా నీరుగారిపోతున్నాయని కాంగ్రెస్ నేత శశి థరూర్ వ్యాఖ్యానించారు.

వామపక్షాల అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ నిర్వహించిన ర్యాలీలో సుజన్ తదితరులు

లెఫ్ట్‌ఫ్రంట్ అభ్యర్థికి మద్దతుగా భారీ ర్యాలీ

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని ధూప్‌గురి అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో లెఫ్ట్‌ఫ్రంట్ నుంచి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి ఈశ్వర చంద్ర రాయ్‌కి మద్దతుగా శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు సుజన్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి సలీల్ అచార్య ఈ ర్యాలీలో పాల్గొన్నారు. బిజెపి మతతత్వ, కార్పొరేట్ విధానాలకు, తృణమూల్ కాంగ్రెస్ గూండాయిజానికీ, అవినీతి పాలనకు వ్యతిరేకంగా ఈ ఎన్నికల్లో ప్రజలు నిలబడాలని, వామపక్ష కూటమి అభ్యర్థిని గెలిపించాలని సుజన్ చక్రవర్తి కోరారు. కాంగ్రెస్ కూడా ఈశ్వర చంద్రరాయ్‌కి మద్దతు ప్రకటించింది. బిజెపి ఎమ్మెల్యే విష్ణుపాద రాయ్ మృతితో ఈ స్థానంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇసి ప్రకటించిన షెడ్యూలు ప్రకారం సెప్టెంబరు 5న ఇక్కడ పోలింగ్ నిర్వహించనున్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam- 530020

O.A. No. 569/2023

BETWEEN:
Union Bank of India, Main Branch, Vijayawada
Rep. by its Senior Branch Manager ... **Applicant**
AND :
M/s. Sunrise Agencies and others ... Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To
1 : **M/s. Sunrise Agencies,** D.No. 24-7-5, Jonnavittula Vari Street, Gandhinagar, Vijayawada, Andhra Pradesh - 520003
2 : **Mr. Sirigiri Narasimha Rao,** S/o. Ashok, D.No. 60-9-10/8, G1, Manasa Apartments, Near Pinnamaneni Hospital, Siddhartha Nagar, Vijayawada.
3 : **Mr. Basude Srikanth,** S/o. Ramesh Kumar, H.No. 3-12-111/2, Madi Veedhi, Narayanapet, Mahaboob Nagar Dist, Telangana.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1) for recovery of a sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m, or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 12-09-2023** to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 23rd day of August, 2023 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal,
Visakhapatnam

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam- 530020

O.A. No. 494/2022

BETWEEN:
Union Bank of India, (Erstwhile Andhra Bank)
Jaggayyapet Branch, Rep. by its Chief Manager ... **Applicant**
AND :
M/s. Rizwan Filling Station and others ... Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To
1 : **M/s. Rizwan Filling Station,** Rep. by its Prop. Mrs. Chede Srivalli, R.S.No. 461/2, Mukthyala Road, Jaggayyapet, Krishna Dist.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1) for recovery of a sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m, or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 18-01-2024** to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 23rd day of August, 2023 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal,
Visakhapatnam

అణు వ్యర్థాలకు అమెరికా సమర్థన

- మోసపూరిత చర్యగా పర్యావరణవేత్తల ఆగ్రహం

వాషింగ్టన్ : అణు ధార్మిక వ్యర్థ జలాలను పసిఫిక్ మహా సముద్రంలోకి విడుదల చేస్తున్న జపాన్ చర్యను అమెరికా సమర్థించింది. ఈ చర్యకు దేశ విదేశాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా అమెరికా మాత్రం జపాన్ వాదనను సమర్థించింది. అణు వ్యర్థాల శుద్ధి చేయడంలో జపాన్ తీసుకున్న భద్రతా చర్యల పట్ల తాము సంతృప్తి చెందామని ప్రకటించింది. అణు ధార్మిక పదార్థాలతో కలుషితమైన నీటిని విడిచిపెట్టే విషయంలో జపాన్ సురక్షితంగా, పారదర్శకంగా వ్యవహరిస్తోందని, పైగా ఇదంతా శాస్త్రీయ దృక్పథంలో కూడిన ప్రక్రియ అని అమెరికా విదేశాంగ శాఖ వత్తాసు పలకడం పట్ల పర్యావరణవేత్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షకురాలిగా గొప్పలు చెప్పుకునే అమెరికా.. అణు వ్యర్థాల విషయంలో జపాన్‌ను సమర్థించి మోసపూరితంగా వ్యవహరిస్తోందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. జపాన్‌ను సమర్థించడం ద్వారా తన స్వార్థ బుద్ధిని, అలాగే ప్రపంచవ్యాప్తంగా ప్రజల దీర్ఘకాలిక సంక్షేమానికన్నా భౌగోళిక రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిచ్చే నయవంచనను అమెరికా బయటపెట్టుకుందని విమర్శించారు. పసిఫిక్ సముద్రంలోకి కలుషితమైన అణు వ్యర్థ జలాలను పారబోయాలన్న జపాన్ ప్రభుత్వ ఆలోచనకు అమెరికా బహిరంగంగా మద్దతునిస్తూ..మరోవైపు జపాన్ నుంచి వ్యవసాయ,



మత్స్యపరిశ్రమ ఉత్పత్తుల దిగుమతులను ఈ ఏడాది ప్రారంభం నుంచీ బాగా తగ్గించుకుందని, దాని ద్వంద్వ నీతికి ఇదే నిదర్శనమని పలువురు శాస్త్రవేత్తలు జపాన్ వ్యవసాయ, అటవీ, మత్స్య విభాగాల డేటాను సైతం ఉటంకిస్తూ విమర్శలు గుప్పించారు. ఇదిలా వుండగా, జపాన్ చర్యకు మద్దతుగా ఆగస్టు 31వ తేదీన ఫుకుషిమా ప్రాంతంలో పర్యటించి అక్కడి చేపలను తింటానని జపాన్‌లో అమెరికా రాయబారి రామ్మా ఎమ్మాన్యుయెల్ చెప్పారు. దీనిపై రాజకీయ నిపుణుడు లూ చావో గ్లోబల్ టైమ్స్‌తో మాట్లాడుతూ, జపాన్ స్వార్థపూరితమైన చర్యను, బాధ్యతారహితమైన వైఖరిని కప్పిపుచ్చడానికి అమెరికా నయవంచన ప్రదర్శిస్తూ, ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తోందని విమర్శించారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam- 530020

O.A. No. 243/2023

BETWEEN:
Union Bank of India, (Erstwhile Andhra Bank) Machavaram Branch, Vijayawada. Rep. by its Chief Manager ... **Applicant**
AND :
Mr. Md. Rajiya Begum others ... Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To
1 : **Md. Rajiya Begum,** W/o. Shaik Shajahan, D.No. 12-50, Tadigadapa Donka Road, Yenamalakuduru, Vijayawada
2 : **Shaik Shajahan,** S/o. Mastan Vali, D.No. 12-50, Tadigadapa Donka Road, Yenamalakuduru, Vijayawada
3 : **Mohammad Subhani,** S/o. Sardar Mohammad, Dr. No. 1 101 B, Alamuru Village, East Godavari Dist - 520015

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 to 3) for recovery of a sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m, or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 21-09-2023** to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 23rd day of August, 2023 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal,
Visakhapatnam

అదానీ గ్రూపుపై విచారణ దాదాపు పూర్తి

- సుప్రీంకోర్టుకు వెల్లడించిన సెబి

న్యూఢిల్లీ : సెక్యూరిటీ చట్టాలను ఉల్లంగించిందనే ఆరోపణలపై అదానీ గ్రూపుపై జరుగుతున్న విచారణ 'దాదాపు పూర్తయింది' అని భారత మార్కెట్ల నియంత్రణా సంస్థ (సెబి) తాజాగా సుప్రీంకోర్టుకు వెల్లడించింది. ఈ మేరకు శుక్రవారం కోర్టుకు స్టేటస్ రిపోర్టును అందచేసింది. అదానీ గ్రూపు నుంచి లిస్టయిన కంపెనీలకు చెందిన 24 లావాదేవీలపై విచారణ చేస్తున్నట్లు సుప్రీంకోర్టుకు సెబి తెలిపింది. స్టాక్ మానిప్యులేషన్, అకౌంటింగ్‌ల్లో అదానీ గ్రూపు అక్రమాలకు పాల్పడినట్లు హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలు చేసింది. దీంతో మార్కెట్లో సుమారు రూ.100 కోట్ల సంపద ఆవిరయింది. అదానీపై ఆరోపణలు నిజమని వెల్లడయితే ఎలాంటి చర్యలకైనా సిద్ధమని సుప్రీంకోర్టుకు సెబి తెలిపింది. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే అదానీ గ్రూపుపై సెబి విచారణ ప్రారంభించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు నియమించిన ఆరుగురు సభ్యులు ఉన్న ప్యానెల్‌కు సెబి తన తుది విచారణ నివేదికను సమర్పించాల్సింది.

నుహ్‌లో జలాభిషేక యాత్రకు అనుమతి లేదు

- హర్యానా డిజిపి వెల్లడి

గురుగావ్ : హర్యానాలోని నుహ్‌లో సోమవారం హిందూత్వ సంస్థలు నిర్వహించతలపెట్టిన జలాభిషేక యాత్రకు అనుమతి లేదని హర్యానా పోలీసు డైరెక్టర్ జనరల్ శత్రుజిత్ కపూర్ శనివారం తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుండి కూడా ఈ యాత్రకు రావాల్సిందిగా నిర్వాహకులు పిలుపిచ్చిన నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణ సజావుగా సాగేలా చూసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. హర్యానా సరిహద్దు రాష్ట్రాల సీనియర్ పోలీసు అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. పరిస్థితులను సక్రమంగా ఎదుర్కొనడానికి సమన్వయంతో వ్యవహరించాల్సిందిగా ఆయన కోరారు.

सत्यमेव जयते
సామాజిక న్యాయం & సాధికారత
మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం

సామాజిక న్యాయం & సాధికారత శాఖ
ప్రకటిస్తున్నారు
69 లక్షల మంది షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు
పథకం ఉన్నత విద్యను అభ్యసించడానికి
2023-24 సంవత్సరానికి ఎస్సీ విద్యార్థుల కోసం పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల పథకం

అర్హత	పరిధి	ఎన్‌టైటిల్‌మెంట్
.తల్లిదండ్రుల/సంరక్షకుల వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలకు మించకూడదు .గుర్తింపు పొందిన కళాశాలలు/పాఠశాలల్లో కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు	. 11వ తరగతి నుండి అన్ని గుర్తింపు పొందిన కోర్సులు . రాష్ట్ర ప్రభుత్వం/కేంద్రపాలిత ప్రాంతం ద్వారా దరఖాస్తులు ఆమోదించబడతాయి మరియు ధృవీకరించబడతాయి .పేద కుటుంబాల కవరేజీ	. నిర్బంధ వాపసు చేయని రుసుములు (ట్యూషన్ ఫీజుతో సహా) . వార్షికంగా **రూ.2500** నుండి **రూ.13500** వరకు విద్యాపరమైన భత్యం . దివ్యాంగులకు 10% అదనపు భత్యం (ప్రత్యేకంగా రక్తపు కవరేజ్)

. విద్యార్థులు వారి సంబంధిత రాష్ట్ర స్కాలర్‌షిప్ పోర్టల్‌లలో దరఖాస్తు చేసుకోవాలి
. విద్యార్థికి చెల్లుబాటు అయ్యే మొబైల్ నంబర్, ఆధార్‌నంబర్ (యుఐడి), ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఖాతా, ఆదాయ ధృవీకరణ పత్రం మరియు కుల ధృవీకరణ పత్రం ఉండాలి

.పథకం మార్గదర్శకాలు మరియు వివరణాత్మక అర్హత ప్రమాణాలు
http://socialjustice.govinischemes/25 లో అందుబాటులో ఉన్నాయి

cbc 38101/13/0018/2324

మీకోసం

కొంచెం గోధుమ పిండిలో ఒక మూత డెటాల్, నీళ్లు పోసి చిన్న చిన్న పిండి ముద్దలు చేసుకోవాలి. వీటిని బాత్‌రూమ్, సింక్ పైపుల వద్ద ఉంచితే చిన్నచిన్న పురుగులు రాకుండా ఉంటాయి.

జీవన సౌరభం

నిరంతరం నేర్చుకుంటే తప్ప ఇతరులకు బోధించలేం. దీపం వెలుగుతూ ఉంటేనే మరో దీపాన్ని వెలిగించగలదు.

చెట్టు నాది



అడవిలో ఒక పెద్ద మర్రిచెట్టు ఉంది. ఒక రోజున ఓ ఏనుగు మేత మేసుకుంటూ విశ్రాంతి కోసం ఆ చెట్టు కిందికి వచ్చింది. 'అబ్బా! భలే చల్లగా ఉంది ఈ చెట్టు నీడ' అనుకుంటూ అక్కడే కాసేపు విశ్రమించింది. కాసేపటికి ఎగురుతూ దుంకుతూ ఓ బడాయి కోతి కిచకిచమంటూ అక్కడకి చేరింది. హాయిగా నిద్రపోతున్న ఏనుగు, ఆ చప్పుడుకు చటుక్కున లేచింది.

లేవటంతోనే.. 'నువ్వు ఇక్కడ ఉండడానికి వీలు లేదు. వెంటనే వెళ్లిపో..' అంది. 'ఎందుకు వెళ్లాలి? ఇది నీ చెట్టా" అని కోతి వెకిలి నవ్వు నవ్వుతూ అంది. 'నేనే మొదట వచ్చాను. కాబట్టి ఈ చెట్టు నాదే' అని ఏనుగు గంభీరంగా అంది.

'చెట్టుమీద మర్రి పండ్లు నువ్వు చూడలేదా? అవి తినుకుంటూ చిటారు కొమ్మన నీకంటే ముందే నేను ఇక్కడికి చేరుకున్నా. కాబట్టి ఈ చెట్టు నాదే' అని కోతి ఏనుగుతో చెప్పింది. కోతి మాటలకు ఏనుగుకు బాగా కోపం వచ్చింది. ఇంతలో ఓ కుందేలు అక్కడికి వచ్చింది. చెట్టు గురించి ఏనుగు, కోతి వాదులాడుకోవడం చూసింది. 'మీ గొడవ ఇక ఆపుతారా.., ఈ మర్రిచెట్టు మీ ఇద్దరిదీ కాదు. నాది' అని గట్టిగా చెప్పింది.

కుందేలు మాటలకు ఆ రెండు నివ్వెరపోయాయి. తరువాత తేరుకుని 'ఇంత పెద్ద వృక్షం నీదెట్లా? అవుతుందని' ప్రశ్నించాయి. అప్పుడు కుందేలు 'మా తాత ఇక్కడికి వచ్చినప్పుడు ఈ చెట్టుకు కొమ్మలు లేవు. ఊడల్లేవు. పండ్లు అంతకన్నా లేవు. చిన్న మొక్కగా ఉంది. మా పూర్వీకులు అందరూ ఇక్కడే ఆడుకునేవారు. మా వాళ్లే ముందు చూశారు కాబట్టి ఈ చెట్టు నాదే అవుతుంద'ని చెప్పింది. ఇలా ఈ ముగ్గురు గొడవపడుతుండగా చెట్టుపై నుండి ఓ పక్షి, కిందకి దిగి, 'ఈ చెట్టు మీదెవరిదీ కాదు.. నాది.. నేను వేసిన రెట్టలోని గింజ వల్ల మొక్క మొలిచి, ఇంత పెద్ద చెట్టు అయ్యింది. అయినా నేనెప్పుడూ ఈ చెట్టు నాదని చెప్పలేదు. దీనిమీద ఎన్నో పక్షులు గూళ్లు ఏర్పరచుకున్నాయి. నీడ నిచ్చే చెట్టు అందరిదీ..' అంది. ఏనుగు, కోతి, కుందేలు తమ తప్పు తెలుసుకున్నాయి. ఇంకెప్పుడూ అలా ప్రవర్తించబోమని పక్షితో అన్నాయి.

- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,
94415 61655.



సరిచేసి రాయండి

పిల్లలూ, ఇక్కడ బొమ్మ చుట్టూ ఉన్న అక్షరాలను సరైన క్రమంలో రాస్తే బొమ్మ పేరు వస్తుంది. రాయండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ

జి.విఘ్నేశ్
8వ తరగతి
జక్కాపూర్,
సిద్దిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

చదరంగంలో ప్రజ్ఞానందం!

పిల్లలు టీవీకి అతుక్కుపోతున్నారు. వారి దృష్టి మళ్లించాలన్న ఓ తండ్రి ఆలోచన ఆ ఇంటి పిల్లవాడిని విశ్వ యవనికపై విజేతగా నిలిపేలా చేసింది. తాజాగా నిర్వహించిన ప్రపంచ చెస్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచిన ఆర్.ప్రజ్ఞానంద గురించే ఇప్పుడు మనం చెప్పకుంటోంది. ఈ పోటీల్లో అతడు రెండో స్థానానికే పరిమితమైనా ప్రపంచ చెస్ పోటీల్లో అత్యంత ప్రతిభ చూపిన పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు.



చెన్నైకి చెందిన ప్రజ్ఞానంద తండ్రి రమేష్‌బాబు పోలియో బాధితుడు. బ్యాంకు ఉద్యోగి. తల్లి నాగలక్ష్మి గృహిణి. అక్క వైశాలి. తెలుగు మూలాలున్న ఈ కుటుంబంలో తల్లిదండ్రులిద్దరూ తెలుగులోనే మాట్లాడుకుంటారు. తండ్రి సంపాదనతోనే ఇల్లు గడిచేది. చిన్ని చిన్ని సంతోషాలు, ఆనందాలతో సరదాగా సాగుతున్న ఆ కుటుంబంలోకి కొత్తగా వచ్చిన టీవీ పెద్ద సమస్య తెచ్చిపెట్టింది. పిల్లలు టీవీకి అతుక్కుపోయేవారు. ఎంత చెప్పినా వినేవారు కాదు. పిల్లల విషయంలో రమేష్, నాగలక్ష్మి చాలా మథనపడేవారు. ఎలాగైనా పిల్లలను టీవీ నుండి దృష్టి మళ్లించాలని చెస్, డ్రాయింగ్ నేర్పించడం మొదలుపెట్టారు. పెద్దదైన వైశాలి చాలా త్వరగానే చెస్‌పై ఆసక్తి పెంచుకుంది. అక్క ఆటను చూస్తున్న ప్రజ్ఞానంద కూడా ఆటపై మక్కువ చూపించేవాడు. అలా రెండేళ్ల ప్రాయం నుండే చదరంగ పావులపై పట్టు సాధించడం మొదలుపెట్టాడు. స్వల్ప కాలంలోనే అక్క కంటే నాలుగు ఎత్తులు ఎక్కువే నేర్చుకున్నాడు. అప్పటికే టోర్నమెంట్లలో పాల్గొంటూ మహిళా గ్రాండ్ మాస్టర్‌గా ఎదిగిన అక్క వైశాలీయే ఆశ్చర్యపోయే ఆటతీరు కనబర్చేవాడు. 2018 నాటికి రాష్ట్ర గ్రాండ్ మాస్టర్ టైటిల్ సాధించి తల్లిదండ్రులను సంతోషంలో ముంచెత్తాడు. ఈ రికార్డు రాష్ట్రానికే పరిమితం కాదు. దేశంలోనే ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కుడిగా, ప్రపంచంలోనే రెండవ అతిపిన్న వయస్కుడిగా నిలిచాడు.

టీవీ నుండి దృష్టి మళ్లించేందుకే ...

ఒక్కోమెట్టు ఎక్కుతూ విజయకేతనాలు ఎగరేస్తున్న ప్రజ్ఞానంద ప్రగతిని చూస్తున్న తండ్రి ఆనందానికి ఇప్పుడు అవధులు లేకుండాపోయాయి. 'ప్రగ్ (అతన్ని ఎక్కువగా అలాగే పిలుస్తారు) ఇంత విజయం సాధిస్తాడని మేం అసలు ఊహించలేదు. పిల్లలు టీవీ చూడకుండా ఉండేందుకు సరదాగా నేర్పించిన ఆటతో వీరు ఇన్ని అద్భుతాలు సృష్టిస్తుంటే చాలా సంతోషమేస్తోంది' అంటూ తాజాగా కొడుకు సాధించిన విజయంతో ఆ తండ్రి ఉబ్బితబ్బిబ్బు అవుతున్నాడు.

12 ఏళ్లకే గ్రాండ్ మాస్టర్..

ఆరేళ్లకే అండర్-7 ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లో రెండవ స్థానంలో నిలిచాడు ప్రగ్. ఆసియా ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించాడు. ఆ తరువాత వరుసగా అండర్-8, అండర్-10 ప్రపంచ యూత్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్స్ గెలుచుకుంటూ తన విజయపరంపరను కొనసాగించాడు. పదేళ్లు వచ్చేసరికి అంతర్జాతీయ మాస్టర్‌గా అసాధారణ ప్రతిభ చూపాడు. ఈ టైటిల్‌ను సాధించిన అతి పిన్న వయస్కుడిగా చెస్ చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించాడు. ఆ తరువాత రెండేళ్లకే 12 ఏళ్లప్పుడు అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్ టైటిల్‌ను సాధించాడు.

అమ్మంటే అంతే ...

తాజాగా జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీ.. బాకులో జరుగుతున్న టోర్నమెంట్‌కు ప్రగ్ సిద్ధమవుతున్నాడు. అప్పటికే పలు స్థాయిల్లో ఉత్తమ ప్రతిభ చూపాడు. ప్రత్యర్థి ఎత్తులకుపై ఎత్తులు వేస్తూ, అలవోకగా పావులను అటూ ఇటూ కదిలించే ప్రజ్ఞానంద ఇంటర్వ్యూల కోసం, అతని ఆటోగ్రాఫ్‌ల కోసం అభిమానులు వేచి చూస్తున్నారు. ఆ దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించేందుకు ఫొటోగ్రాఫర్లు సిద్ధమయ్యారు. అప్పుడే అక్కడికి వచ్చాడు ప్రగ్. ఆట తీరుపై తన ఆలోచనలపై మాట్లాడుతున్నాడు. ఇంతలో అక్కడే సాదాసీదాగా చీరకట్టుతో ఉన్న ఓ మహిళ ఫొటోగ్రాఫర్ల దృష్టిని ఆకర్షించింది.

ప్రగ్ మాట్లాడుతున్నప్పుడు అతనివైపే చూస్తోంది ఆమె. ఆ చూపులో ప్రేమ,

ఆప్యాయతే కాదు.. అందనంత ఎత్తు ఎదిగిన కొడుకును చూసి మురిసిపోతోందా తల్లి.. తన ఆనందం ఆమె కళ్లల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అంత సంతోషాన్ని తట్టుకోలేక ఆ కళ్లు సంద్రాలై వర్షిస్తుంటే చీరకొంగుతో వాటిని అదిమిపెట్టడం చూసిన కెమెరా కన్ను ఆ అపురూప క్షణాలను క్లిక్ మనిపించాయి. ఆ దృశ్యాలను చూసిన చెస్ ప్రేమికులు 'అమ్మంటే.. అంతే.. బిడ్డ ఉన్నతిని చూసి మురిసిపోతుంది' అంటూ ప్రశంసలు కురిపించారు.

వంట కుక్కర్ తీసుకెళ్తుంది..

ప్రగ్‌తో పాటే నాగలక్ష్మి ప్రతి టోర్నమెంట్‌కు హాజరవుతుంది. కొడుకుతో పాటు ప్రపంచం చుట్టేస్తున్న ఆమె తనతో ఓ వంట కుక్కర్‌ని కూడా తీసుకొస్తుంది. బిడ్డ ఆరోగ్యం కోసం ఆమె పడుతున్న ఆరాటం అందులో కనపడుతోంది.

ధైర్యం చెబుతుంది..

ఆట అన్న తరువాత గెలుపోటములు సహజం. అలా ప్రగ్ ఆడిన ప్రతి ఆటలో అతని విజయాలకే కాదు.. అపజయాలకు కూడా అమ్మ తోడుంటుంది. 'అమ్మ నా వెంట వచ్చేది.. నాకు ఇష్టమైన రసం, అన్నం వండిపెట్టడానికే కాదు.. ఓటమి వల్ల నేను కుంగిపోకుండా ఎంతో ధైర్యం చెబుతుంది. ఒత్తిడితో ఉన్న మాలాంటి వారికి ఈ రకమైన ప్రోత్సాహం చాలా అవసరం. అందరికీ ఈ అవకాశం రాదు. నాకు మాత్రం మా అమ్మ ఉంది. ఎప్పుడూ నా పక్కనే ఉంటుంది. నాకే కాదు.. అక్క వైశాలీ ఆడే టోర్నమెంట్లకు కూడా అమ్మ వెంటే ఉంటుంది' అంటూ ఈ సందర్భంలో ప్రగ్నానంద అమ్మ గురించి గొప్పగా చెప్పాడు.

ఆమె వల్లే పిల్లలు ఎదిగారు..

'ప్రగ్ పదేళ్ల నుండి అంతర్జాతీయ ప్రదర్శనలు ఇస్తున్నాడు. అతనితో పాటే నాగలక్ష్మి కూడా ప్రయాణిస్తుంది. ప్రగ్ విజయంలో ఆమె ప్రోత్సాహం చాలా ఉంది. తను లేకపోతే పిల్లలు ఈ స్థాయికి వచ్చేవారు కాదేమో.. అందుకే పిల్లల పట్లే కాదు.. నాగలక్ష్మి గురించి కూడా నాకు గర్వంగా ఉంటుంది' అంటున్నాడు రమేష్‌బాబు.

ఇద్దరు బిడ్డలూ చెస్‌లో రాణించడం గురించి మనం గొప్పగా మాట్లాడుకుంటున్నాం కానీ.. బిడ్డలిద్దరినీ ప్రోత్సహించేందుకు ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితి సరిపోదు. ఈ కారణంగా మొదట్లో ప్రగ్‌ని ఆటలో నిలువరించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నించారు. కానీ ఎంతోకాలం ఆ మాటపై ఉండలేకపోయారు. శక్తికి మించి మరీ ప్రజ్ఞానందని కూడా ఆటలో ప్రోత్సహించారు. బిడ్డల ఇష్టాయిష్టాలు తెలుసుకోవడమే కాదు, ఆ దారిలో వారి వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్న రమేష్‌బాబు, నాగలక్ష్మి ఎంతోమంది తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

ప్రణయ్‌కు కాంస్యమే

హోరాహోరీ సెమీస్‌లో ఓటమి ● బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్

కొపెన్‌హగెన్(డెన్మార్క్): ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ హెచ్ఎస్ ప్రణయ్ కాంస్య పతకానికే పరిమితమయ్యాడు. శనివారం జరిగిన మూడుసెట్ల హోరాహోరీ పోటీలో ప్రణయ్ 21-18, 13-21, 14-21తో 3వ సీడ్, థాయ్‌లాండ్‌కు చెందిన విదిత్‌శరణ్ చేతిలో పోరాడి ఓడాడు. తొలి గేమ్‌ను ఉత్కంఠ పోటీలో నెగ్గిన ప్రణయ్ రెండో గేమ్‌లోనూ ఓ దశలో 7-7పాయింట్లతో సమంగా నిలిచాడు. ఆ తర్వాత వరుసగా పాయింట్లు కోల్పోయి 8-11పాయింట్లతో వెనుకబడ్డాడు. ఆ తర్వాత అలసటకు గురై 13-21తో గేమ్‌ను చేజార్చుకున్నాడు. మూడో, నిర్ణయాత్మక గేమ్‌లోనూ తొలుత ఒత్తిడి లోనైన ప్రణయ్ 7-11పాయింట్లతో వెనుకబడ్డాడు ఆ తర్వాత 13-15పాయింట్లతో పోరాడినట్లు కనిపించినా.. 3వ ర్యాంకర్ విదిత్.. వరుసగా పాయింట్లు సాధించి ఆ గేమ్‌ను చేజిక్కించుకున్నాడు. ఈ మ్యాచ్ సుమారు గంటా 16నిమిషాలసేపు సాగింది. దీంతో విదిత్ ఫైనల్‌కు చేరాడు. దీంతో సెమీస్‌లో ఓడిన ఇరువురు షట్లర్లకు కాంస్య పతకాలు దక్కనున్నాయి. దీంతో భారత అగ్రశ్రేణి షట్లర్లకు అందని ద్రాక్షగా ఉన్న ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకం ప్రణయ్ సొంతమైంది.శుక్రవారం ప్రణయ్ టాప్‌సీడ్ అక్సెల్సన్(డెన్మార్క్)పై సంచలన విజయం సాధించి ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. సెమీస్‌లో ప్రణయ్ డిఫెండింగ్ ఛాంపియన్ విక్టర్ అక్సెల్‌సెన్‌ను 13-21, 21-15, 21-16 తేడాతో ఓడించి సెమీస్‌కు చేరాడు. ఇక గత ఏడాది పురుషుల డబుల్స్‌లో స్వర్ణ పతకం సాధించి చరిత్ర సృష్టించిన సాత్విక్-చిరాగ్ జోడీ ఈసారి క్వార్టర్స్‌లో భారత జోడీ 18-21, 19-21తో డెన్మార్క్ జంట చేతిలో ఓడారు.

ఫైనల్స్‌కు రాయలసీమ కింగ్స్

పోరాడి ఓడిన గోదావరి టైటాన్స్ ● ఎపిఎల్ సీజన్-2

విజయానందంలో రాయలసీమ కింగ్స్ క్రీడాకారులు

ప్రజాశక్తి - పిఎం.పాలెం (విశాఖపట్నం)

ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఎపిఎల్) సీజన్-2 ఫైనల్స్‌కు రాయలసీమ కింగ్స్ జట్టు ప్రవేశించింది. విశాఖలోని పిఎం.పాలెం ఎసిఎ-విడిసిఎ క్రికెట్ స్టేడియంలో శనివారం జరిగిన ఉత్కంఠభరిత సెమీఫైనల్లో రాయలసీమ కింగ్స్ జట్టు మూడు పరుగుల తేడాతో గోదావరి టైటాన్స్‌పై గెలిచింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాయలసీమ కింగ్స్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 218 పరుగుల అత్యధిక స్కోర్‌ను నమోదు చేసింది. ఓపెనర్ బ్యాట్స్‌మన్ కెహెచ్.వీరారెడ్డికేవలం 47 బంతుల్లో 8 సిక్స్‌లు, 7 ఫోర్లతో 92 పరుగులు చేశాడు. టి.వంశీకృష్ణ, కెప్టెన్ జిహెచ్.విహారి చెరో 43 పరుగులు చొప్పున 86 పరుగులు చేశారు. భారీ లక్ష్య ఛేదనలో గోదావరి టైటాన్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసి ఓటమి పాలైంది. ఆ జట్టు ఓపెనర్ బ్యాట్స్‌మ్యాన్ మునిష్ రెడ్డి 40 బంతుల్లో 5 సిక్స్‌లు, 12 ఫోర్లతో 89 పరుగులు చేశాడు. మిగతా బ్యాటర్స్ రాణించకపోవడంతో గోదావరి జట్టు గెలుపు ముంగిట బోల్తాపడింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68